**రిపోర్టర్లు కావలెను**

కందనవోలు జాతీయ తెలుగు దినపత్రిక

సంచలన వార్తా కథనాలతో ముందుకు దూసుకుపోతున్న కందనవోలు జాతీయ తెలుగు దినపత్రిక నందు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో బ్యూరో ఇన్‌చార్జిలు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ, మండల కేంద్రాలలో వార్తలను సేకరించుటకు మరియు ప్రకటనలను సేకరించుటకు రిపోర్టర్లు కావలెను. ఆసక్తి గల వారు క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు.

**Cell: 9866584957**



వాయిస్

# కందనవోలు

VOICE KANDANAVOLU NATIONAL TELUGU DAILY

జాతీయ తెలుగు దినపత్రిక






ANDHRA RRADESH : KURNOOL NANDYALA ,ANANTHAPURAM,SATHYASAI,YSR KADAPA,ANNAMAYYA CHITTOOR,"TI.RUPATHI "GUNTUR "PALANADU "AMARAVATHI"KRISHNA "NTR DISTRICT Eluru,"VISHAKAPATNAM "ASR MANYAM DISTRICT "ANAKAPALLI DISTRICT TELANGANA : MAHABOOB NAGAR, JOGULAMBA GADWALL DISTRICT,HYDERABAD RANGA REDDY DISTRICT

ప్రచురణ : కర్నూలు, బుధవారం 01-04-2026 సంపుటి : 07 సంచిక : 271 పేజీలు : 8 వెల : రూ 4-00


## దేశంలో ఇంధన పరిస్థితి అదుపులో ఉంది: మోదీ



వావ్ థరాద్: పశ్చిమాసియాలో ఉద్రిక్తతల ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం తలెత్తిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇంత సంక్షోభంలోనూ ఇండియాలో పరిస్థితి అదుపులో ఉందని చెప్పారు. భారత్ సమర్ధవంతంగా అమలు చేస్తున్న విదేశాంగ విధానం, ప్రజల ఐక్యతే ఇందుకు కారణమని అన్నారు. ప్రధానమంత్రి గుజరాత్ పర్యటనలో భాగంగా మంగళవారంనాడు అసర్వా–అసర్వా–ఖేద్‌బ్రహ్మ రైలు సర్వీసును జెండా ఊపి ప్రారంభించారు. పలు రైల్వే ప్రాజెక్టులను కూడా ఈ సందర్భంగా ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, జాతీయ సంఘీభావం అవసరమైన ప్రస్తుత తరుణంలో కాంగ్రెస్ నేతలు భయాలు, వదంతులు వ్యాప్తి చేయడంలో బిజీగా ఉన్నారని తప్పుపట్టారు. చిక్కులు మరింత పెరుగుతాయని కాంగ్రెస్ ఎదురుతెన్నులు చూస్తోందని, తమ రాజకీయ ప్రయోజనాల కోసం పరిస్థితిని వాడుకునేందుకు రాజకీయ రాబందులా ఎదురు చూస్తోందని విమర్శించారు. సోలార్ విద్యుత్ రంగంలో గుజరాత్ ముందంజలో ఉంటూ వెలుగులు విరజిమ్ముతోందని ప్రధాని ఈ సందర్భంగా ప్రశంసించారు. పునరుత్పాదక ఇంధన అభివృద్ధిలో దేశంలోనే గుజరాత్ ముందుందని అన్నారు. 2010లో తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మల్టీ టెక్నాలజీ ప్రాజెక్టు అయిన సోలార్ పార్క్‌ను ఏర్పాటుకు చొరవ తీసుకున్నానని, అది ఈ ప్రాంతంలో సోలార్ ఎనర్జీ మూవ్‌మెంట్‌కు ఎంతో దోహదపడిందని గుర్తు చేశారు.

## అమరావతి పై కేంద్రం భారీ శుభవార్త, కొత్త చరిత్ర..!!

అమరావతి, మార్చి 31: ఏపీ రాజధాని అమరావతి కేంద్రంగా కీలక నిర్ణయాలు జరుగుతున్నాయి. అమరావతి ఏపీ రాజధాని గా పార్లమెంట్ ఖరారు చేస్తూ రాజముద్ర వేసేందుకు తుది కసరత్తు జరుగుతోంది. ఈ మేరకు ఏపీ పునర్విభజన చట్టంలో సవరణల దిశగా బిల్లు సిద్దం అయింది. పార్లమెంట్ లో ఈ బిల్లు ప్రవేశ పెట్టనున్నారు. ఆమోదం లాంఛనంగానే కనిపిస్తోంది. దీని ద్వారా అమరావతి శాశ్వత రాజధానిగా అమరావతి నిలిచిపోనుంది. రాజధాని నిర్మాణం వేళ ఈ నిర్ణయం రైతులకు బిగ్ రిలీఫ్ గా మారనుంది. అమరావతి పై కేంద్రం బిగ్ అప్డేట్ ఇచ్చింది. అమరావతి శాశ్వత రాజధానిగా గుర్తించాలని కోరుతూ ఏపీ కేబినెట్.. ఏపీ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం తీర్మానం చేసాయి. ఆ ప్రతిని కేంద్రానికి పంపారు. దీని పైన చర్చల తరువాత ఈ బిల్లు రేపు జరిగే కేంద్ర కేబినెట్ సమావేశంలో చర్చించి ఆమోదించనున్నారు. ఆ వెంటనే లోక్ సభలో కేంద్ర హోం మంత్రి ఏపీ పునర్విభజన చట్టం సవరణ కోసం బిల్లును ప్రతిపాదించనున్నారు. 2014 లో చేసిన ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం పదేళ్లు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా కొనసాగనుంది. ఈ గడువు పూర్తి కావటంతో.. 2024 జూన్ 2వ తేదీ నుంచి ఏపీ రాజధానిగా అమరావతి గుర్తిస్తూ ఈ బిల్లును సభలో ప్రవేశ పెడుతున్నారు. లోక్ సభలో ఆమోదం తరువాత రాజ్యసభలోనూ బిల్లును ప్రవేశ పెట్టి ఆమోదించనున్నారు. దీని ద్వారా ఇక అమరావతి ఏపీ శాశ్వత రాజధానిగా రాజముద్ర పడనుంది. ఇక శాశ్వత రాజధానిగా అమరావతి ఇప్పటికే అమరావతిని శాశ్వత రాజధానిగా గుర్తించాలని కోరుతూ ఏపీ అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో మూడు రాజధానుల ప్రతిపాదనలతో అమరావతి రైతుల్లో ఆందోళన మొదలైంది. దీంతో.. ప్రభుత్వం రెండో విడత భూ సమీకరణ చేస్తున్న వేళ అమరావతికి చట్టబద్దత కల్పించాలనే డిమాండ్ తెర మీదకు వచ్చింది. దీంతో.. ప్రభుత్వం ఈ దిశగా కేంద్రంతో సంప్రదింపులు చేసింది. కేంద్రం సూచనల మేరకు రాష్ట్రంలో తీర్మానం చేసి కేంద్రానికి నివేదించారు. కాగా.. అసెంబ్లీ తీర్మాన సమయంలో వైసీపీ గైర్హాజరు అయింది. ఇక.. ఇప్పుడు పార్లమెంట్ లో బిల్లుకు చట్టబద్దత వేళ వైసీపీ హాజరై తమ అభ్యంతరాలను చెబుతూనే.. బిల్లుకు మద్దతు ఇస్తారని పార్టీ నేతల సమాచారం. అయితే, అమరావతి పై పార్లమెంట్ లో ఎలాంటి అభ్యంతరాలు లేకుండా ఈ పునర్విభజన చట్టం సవరణ బిల్లుకు ఆమోదం లభించటం లాంఛనమే.



## పోలీస్ వాహనంలో పేలుడు..

### నలుగురికి గాయాలు



కృష్ణా జిల్లా, మార్చి 31: కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్‌స్టేషన్‌కు చెందిన వాహనంలో పేలుడు సంభవించింది. దీపావళి సందర్భంగా సీజ్ చేసిన టపాసులను తరలిస్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. పోలీసు వాహనంలో టపాసులు ఒక్కసారిగా పేలడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. దీంతో వాహనం పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో ఎస్సై సహా నలుగురు పోలీసు సిబ్బంది తీవ్రంగా గాయపడ్డారు. వారిని వెంటనే సమీప ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.ఈ ఘటనపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. పోలీసు వాహనంలో టపాసులు తీసుకెళ్తున్న సమయంలో ప్రమాదవశాత్తు పేలుడు సంభవించిందా? లేక ఎవరైనా ఉద్దేశపూర్వకంగా చేశారా అనే అంశాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

## యూసీసీ అమలు, లవ్ జీహాద్‌కు చెక్..

### అస్సాంలో బీజేపీ ఎన్నికల మేనిఫెస్టో



గువాహటి: అస్సాం అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పార్టీ మేనిఫెస్టోను బీజేపీ (ఃఏఖ) మంగళవారంనాడు విడుదల చేసింది. బీజేపీ తిరిగి అధికారంలోకి వస్తే మూడు నెలల్లోపు ఉమ్మడి పౌర స్మృతి (జఅఅ) అమలు చేస్తామని భరోసా ఇచ్చింది. 'లవ్ జిహాద్', 'ల్యాండ్ జిహాద్'కు చరమగీతం పాడేందుకు సమర్ధవంతమైన చట్టాన్ని తీసుకువస్తాయని పేర్కొంది. 31 వాగ్దానాలతో కూడిన బీజేపీ 'సంకల్ప్ పత్ర'ను అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సహా పలువురు నేతలు విడుదల చేశారు. ఉమ్మడి పౌర స్మృతి(యూసీసీ) అమలు చేయడం ద్వారా అస్సాం నాగరికత, వారసత్వం, ప్రజల హక్కులను పరిరక్షిస్తామని, ఆరో షెడ్యూల్, ఎస్టీ ప్రాంతాలు మినహా అంతటా యూసీసీ అమలు చేస్తామని మేనిఫెస్టోలో బీజేపీ వాగ్దానం చేసింది. ల్యాండ్, హెరిటేజ్, స్థానికుల హక్కులను కాపాడేందుకు ఇమిగ్రెంట్స్ యాక్ట్–1950ను అమలు చేస్తామని, అక్రమ వలసదారులు ఆక్రమించుకున్న భూములను కనిపెట్టి, వెనక్కి తీసుకుంటామని పేర్కొంది. నిజమైన అస్సాం పౌరులకు భూమి హక్కులు కల్పిస్తామని హామీ ఇచ్చింది. ఇండియాన్ ఈస్ట్రన్ గేట్‌వేగా అస్సాంను తీర్చిదిద్దేందుకు రూ.5 లక్షల కోట్లు వెచ్చిస్తామని, వరదల నుంచి అస్సాంకు విముక్తి కల్పించేందుకు 'వరద నిరోధక మిషన్' ప్రారంభించి రూ18,000 కోట్లు వెచ్చిస్తామని పేర్కొంది. జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ, ఒక యూనివర్శిటీ, ఒక ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు చేస్తామని, మహిళలకు నెలకు రూ.3,000 ఆర్థిక సాయం అందిస్తామని, లఖ్‌పతి దీదీ పథకం కింద 40 లక్షల మంది మహిళలకు ప్రోత్సాహకాలు ఇస్తామని, టీ తోటల కార్మికుల వేతనాలను రాబోయే ఐదేళ్లలో రోజుకు రూ.500 చొప్పున పెంచుతామని, ఇళ్లు కట్టించి ఇస్తామని మేనిఫెస్టోలో వాగ్దానం చేసింది. 126 స్థానాలున్న అస్సాం అసెంబ్లీకి ఏప్రిల్ 9న పోలింగ్ జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

## చల్లపల్లి ఘటనపై మంత్రి వాసంశెట్టి తీవ్రదిగ్భ్రాంతి

విజయవాడ,కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్ స్టేషన్లో సీజ్ చేసిన టపాసులు పేలిన ఘటనపై ఇంచార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ స్పందించారు. చల్లపల్లి పోలీస్ స్టేషన్లో జరిగిన టపాసుల పేలుడు ఘటనపై మంత్రి తీవ్రదిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. ఘటనలో గాయపడిన పోలీసు సిబ్బంది, సిబ్బందికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రమాదానికి గల కారణాలను తక్షణమే తెలుసుకుని పూర్తి స్థాయి విచారణ జరపాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా పోలీస్ స్టేషన్లలో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. సీజ్ చేసిన పేలుడు పదార్థాల నిల్వలో నిర్లక్ష్యం ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి పరిస్థితిపై సమీక్షించారు. ప్రమాదానికి గురైన ప్రాంగణంలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని సూచించారు.

## ఏపీలో వ్యాపారులకు ఊరట

### – కమర్షియల్ గ్యాస్ పై సర్కార్ ఉత్తర్వులు..!

ఇరాన్ వార్ ప్రభావంతో ఎల్పీజీ (ఒఖఉ) సరఫరాలు తగ్గిపోయి ఇబ్బందులు పడుతున్న వ్యాపారులకు ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఇప్పటికే కేంద్రం తీసుకున్న నిర్ణయం ప్రకారం వాణిజ్య అవసరాలకు 70 శాతం మేర గ్యాస్ అదనపు కోటాను కేటాయిస్తూ ఆదేశాలు ఇచ్చింది. వ్యాపారులు తమ అసోసియేషన్ పరిధిలో గ్యాస్ ఎంత మేర అవసరమో జిల్లా జాయింట్ కలెక్టర్లకు చెబితే, ప్రాధాన్యత ప్రకారం గ్యాస్ బండలను కేటాయించబోతున్నారు. రాష్ట్రంలో గ్యాస్, పెట్రోలు, డీజిల్ సరఫరా తీరు, వాస్తవ పరిస్థితి, అందుబాటులో ఉన్న నిల్వలపై మంత్రి నాదెండ్ల మనోహర్ ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, గ్యాస్ ఏజెన్సీలు, స్టేట్ కోఆర్డినేటర్లతో సమీక్షించారు. రాష్ట్రంలో ఎక్కడా ఎల్పీజీ కొరత లేదని, గృహ అవసరాలకు సంబంధించి కొన్ని అనవసర భయాల వల్ల ఎక్కువ బుకింగ్ లు ఇటీవల జరిగాయన్నారు. దీంతో సరఫరాలో కాస్త లోపం వచ్చిందన్నారు. దాన్ని మళ్లీ గాడిన పెట్టే చర్యలు వేగంగా జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో సగటున రోజువారీ 1.80 లక్షల గ్యాస్ బుకింగ్ లు జరిగేవని, సోషల్ మీడియాలో వదంతులతో ఒకే రోజు 5 లక్షల బుకింగ్ లు జరిగి సరఫరాలో ఇబ్బందులు ఏర్పడ్డాయన్నారు. దీంతో బుకింగ్ చేసుకున్న వారికి కెపాసిటీ మించి డెలివరీలు చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. క్రమంగా బ్యాక్ ల్యాగ్ బుకింగ్ లు పూర్తి అయి, పరిస్థితి మెరుగవుతోందన్నారు. కేంద్రం కూడా అర్బన్ ప్రాంతాల్లో 25 రోజులకు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజుల గడువులో మాత్రమే గ్యాస్ బుకింగ్ చేసుకునే సౌలభ్యం తీసుకొచ్చింది. దీంతో గ్యాస్ బుకింగ్ లు మెల్లగా సాధారణ స్థాయికి వస్తున్నాయని తెలిపారు. ఇప్పుడు వ్యాపారులు తమ అసోసియేషన్ల ద్వారా జిల్లా జాయింట్ కలెక్టర్లను సంప్రదించి, వారి అవసరాలను తెలియజేస్తే దాని ప్రకారం వాణిజ్య అవసరాలకు గ్యాస్ ను అధికారులు కేటాయిస్తారని మంత్రి తెలిపారు.




## రాష్ట్ర ప్రజల శాశ్వత రాజధానిగా అమరావతి: టీడీపీ ఎంపీలు



న్యూఢిల్లీ, మార్చి 31: రాష్ట్ర ప్రజలకు శాశ్వత రాజధానిగా అమరావతి ఉంటుందని లోక్‌సభలో టీడీపీ ఫ్లోర్ లీడర్ లావు శ్రీకృష్ణదేవరాయలు వెల్లడించారు. సోమవారం న్యూఢిల్లీలో ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో ఆయన మాట్లాడుతూ.. బుధవారం పార్లమెంట్‌లో అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లును ప్రవేశపెట్టనున్నారని తెలిపారు. ఈ బిల్లు ద్వారా రాజధాని రైతులకి మరింత భరోసా వస్తోందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. రైతులు నమ్మకంతోనే.. రాజధానికి భూములు ఇచ్చారన్నారు. రాష్ట్రంలోని పరిస్థితులను కేంద్రం అర్థం చేసుకుందని చెప్పారు. గత జగన్ ప్రభుత్వం రాజధానిని అడ్డుకోవాలని చూసిందని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి రాజధానికి 30 వేల ఎకరాలు కేటాయిస్తామని చెప్పి.. అధికారంలోకి వచ్చాక మాట మార్చారని గుర్తు చేశారు.జగన్ ఇప్పుడు అసెంబ్లీకి వచ్చినా? రాకపోయినా రాష్ట్ర ప్రజలు పట్టించుకోరని శ్రీకృష్ణదేవరాయులు పేర్కొన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలకు క్లారిటీ లేదని విమర్శించారు. ఎక్కడ ఏం మాట్లాడతారో వారికే తెలియదని మండిపడ్డారు. రాజధాని అమరావతికి తాము వ్యతిరేకం కాదని వైసీపీకి చెందిన సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా ఎంపీ గుర్తుచేశారు. వైసీపీ నేతలు ఒక్కొక్కరు ఒక్కో విధంగా రాజధానిపై మాట్లాడుతున్నారని చెప్పారు. సీఎం చంద్రబాబు రైతులకు మాటిచ్చారని.. ఇప్పుడు దానిని నిలబెట్టుకున్నారని వివరించారు. ఏపీ పునర్విభజన చట్టంపై తాను పార్లమెంటులో ఇప్పటివరకు 20 సార్లకు పైగా మాట్లాడానని ఎంపీ చెప్పారు.లోక్‌సభకు రాజధాని అమరావతి బిల్లు రాబోతుందని.. ఇది ఒక ఆంధ్రుడిగా తనకు గర్వంగా ఉందని విజయనగరం ఎంపీ కె.అప్పలనాయుడు తెలిపారు. రాష్ట్రానికి అమరావతి రాజధానిగా ఉండాలని 30 వేల ఎకరాల భూములను రైతులు ఇచ్చారని వివరించారు. 2014లో సీఎం చంద్రబాబు పిలుపునిస్తే రైతులు స్వచ్ఛందంగా భూములిచ్చారని చెప్పారు. దేశంలో ఎక్కడా ఇలా జరగలేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. భూసేకరణ చంద్రబాబు హయాంలోనే జరిగిందని.. రాజధాని సైతం వారి హయంలోనే గుర్తిస్తున్నారని ఎంపీ వివరించారు.అమరావతి రాజధాని నిర్మాణంపై వైసీపీ అధినేత, మాజీ సీఎం ఎన్నో కుట్రలు చేశారని విమర్శించారు. వైసీపీ నేతలు సైతం రాజధాని నిర్మాణం జరగకుండా అడ్డుకున్నారని పేర్కొన్నారు. ఆ పార్టీ అధినేతకు ఇది చెంపపెట్టు లాంటిదన్నారు. రాజధాని అమరావతిపై జగన్ తన వక్రబుద్ధి చూపించారని చెప్పారు. అమరావతి బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపిందన్నారు. ప్రపంచ స్థాయి రాజధానిగా అమరావతి రూపుదిద్దుకుంటోందని విశ్వాసం వ్యక్తం చేశారు.సీఎం చంద్రబాబు దార్శనికత(విజన్) అందరికీ తెలుసన్నారు. రాజధాని బిల్లు వెనక్కు వస్తుందని వైసీపీ నేతలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వైఎస్ జగన్ కాదు కాదా.. ఎవరొచ్చినా రాజధాని అమరావతిని అడ్డు కోలేరని ధీమాతో చెప్పారు.

## టిడిఆర్ బాండ్ల జారీ వేగవంతం: నగర పాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్







కందనవోలు కర్నూలు నగరంలోని కిడ్స్ వరల్డ్ నుండి కల్లూరు దర్వాజా వరకు రహదారి విస్తరణ (ఆర్డీపి-2) కు సంబంధించి టిడిఆర్ బాండ్ల జారీ ప్రక్రియ వేగవంతం చేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అన్నారు. మంగళవారం ఆయన స్థానిక కే.ఎం. హాస్పిటల్ వద్ద విస్తరణ కొలతలు పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరాభివృద్ధిలో భాగంగా ట్రాఫిక్ నియంత్రణకు రహదారి విస్తరణ పనులు చేపట్టనున్నట్లు, త్వరలో టిడిఆర్ బాండ్ల జారీ పూర్తి చేస్తామన్నారు. 180 ఆస్తులు ప్రభావితం అవ్వగా, 50 బాధితుల వరకు సమ్మతి పత్రాలు సమర్పించారని, మిగిలిన బాధితులు సైతం వెంటనే పత్రాలు సమర్పిస్తే టిడిఆర్ ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు.కార్యక్రమంలో ఇంచార్జీ సిటీ ప్లానర్ వై.వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, బిల్డింగ్ ఇంస్పెక్టర్ మధుగోపాల్, మాజీ కార్పొరేటర్ కురుబ పరమేష్, ఇంచార్జీ మహేబూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## అనాథ వృద్ధురాలికి కి దహన సంస్కరణలు రాయలసీమ శకుంతల



కందనవోలు కర్నూలు కర్నూల్ అశోక్ నగర్ పంప్ హౌస్ ఎదురుగా ఉన్న పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలో ఈరోజు ఉదయం 5 గంటలకు మిసాల మారెమ్మ అనే వృద్ధురాలు మృతి చెందడం జరిగింది. రాయలసీమ మహిళా సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షురాలు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి వసతి గృహనిర్వాకురాలు రాయలసీమ శకుంతల మాట్లాడుతూ మిసాల మారెమ్మ అనే వృద్ధురాలు మూడు సంవత్సరాల నుండి మా వసతి గృహంలో ఉంటుంది. ఆమెకు సంబంధించిన వాళ్ళు ఎవరూ లేరు ఆమె గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉన్నది. ఆమె ఈరోజు అనగా మంగళవారం తెల్లవారుజామున ఐదు గంటలకు మరణించింది. ఆమెకు ఎవరు లేని కారణంగా దహన సంస్కరణలు నేనే చేయడం జరిగిందన్నారు. సమాజంలో తల్లిదండ్రుల ఆలనా పాలన కొడుకులు, కోడళ్ళు కూడా పట్టించుకోవడం మానేశారు. రోజురోజుకు మానవతా విలువలు దిగజారి పోతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ నిర్వాహకులు పాల్గొన్నారు

## కర్నూలులో జిల్లా బడ్జెట్ సమావేశం

## వలసల నివారణపై చైర్మన్ దేవేంద్రప్ప ప్రస్తావన..

కందనవోలు న్యూస్:కర్నూలులో నిర్వహించిన 2026-27 జిల్లా బడ్జెట్ సమావేశం ఉమ్మడి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప హాజరై కీలక అంశాలను ప్రస్తావించారు.ముఖ్య అతిథిగా జిల్లా ఇన్చార్జ్ మంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు. పరిశ్రమల శాఖామంత్రి టీజీ భరత్, ఎమ్మెల్యేలు దస్తగిరి, నాగేశ్వర్ రెడ్డి, ఇన్చార్జులు రాఘవేంద్ర రెడ్డి, వైకుంఠం జ్యోతి, జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ, వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ దేవేంద్రప్ప మాట్లాడుతూ, ఆదోని డివిజన్‌లోని ఆదోని, కోసిగి, కౌతాళం, హాలహర్వి, ఆస్పరి, ఆలూరు మండలాల్లో వలసలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వలసల నివారణకు వేదవతి నది నుంచి సాగునీరు అందించడంతో పాటు హంద్రీనీవా ద్వారా లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా తుంగభద్ర కాలువకు నీరు అందించాలని కోరారు.అదేవిధంగా గురుకుల పాఠశాలలు, బీసీ వసతి గృహాలు పెంచాలని, ఉపాధిహామీ పనుల ద్వారా గ్రామీణ రహదారులు అభివృద్ధి చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆదోనిని జిల్లాగా ప్రకటించాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు.



## బయలు వీరభద్రస్వామికి ప్రదోషకాల అభిషేకం




కందనవోలు శ్రీశైలంలోకకల్యాణం కోసం దేవస్థానం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించనున్నది. ప్రతీ మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామి వారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించబడుతున్నాయి.

బయలువీరభద్రస్వామివారు శివభక్తగణా లకు అధిపతి. అదేవిధంగా శ్రీశైలక్షేత్రపాలకుడుగా క్షేత్రానికి ఆరుబయట ఉండి, ఎటువంటి ఆచ్ఛాదన, ఆలయం లేకుండగా బయలుగా దర్శనమిస్తాడు కనుక ఆయనకు బయలువీరభద్రస్వామి అని పేరు వచ్చింది. ప్రసన్నవదనంతో కిరీట మకుటాన్ని కలిగి దశభుజుడైన స్వామివారు పది చేతులలో వివిధ ఆయుధాలతో దర్శనమిస్తాడు. స్వామివారికి క్రిందివైపున కుడివైపు దక్షుడు, ఎడమవైపు భద్రకాళి దర్శనమిస్తారు. ఈ స్వామిని దర్శించినంత మాత్రానే ఎంతటి క్లిష్ట సమస్యలైనా తొలగిపోతాయని, వ్యాధులు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని ప్రసిద్ధి.ముఖ్యంగా ఆగమసంప్రదాయంలో క్షేత్రపాలక పూజకు చాలా విశేషస్థానం ఉంది. క్షేత్ర పాలకుడికి పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయం,బాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. మంగళవారం, ఆదివారం మరియు అమావాస్య రోజులలో చేసే వీరభద్రపూజ అనేక ఫలితాలు ఇస్తుందని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోషాలు, దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి.ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.

## నందీశ్వరస్వామికి విశేషపూజ





కందనవోలు శ్రీశైలం లోక కల్యాణం కోసం దేవస్థానం ఆలయప్రాంగణంలోని నందీశ్వర స్వామికి (శనగల బసవన్న స్వామివారికి) విశేషార్చనలను నిర్వహించనున్నది. ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుందిఅనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతుందిఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది.వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది.

## మాలబార్ గోల్డ్ సంస్ద ఆధ్వర్యంలో విద్యార్ధులకు స్కాలర్ షిప్ లను అందజేసిన జాయింట్ కలెక్టర్




కందనవోలు న్యూస్. కర్నూలువిద్యార్థులు వారి లక్ష్యాలను సాకారం చేసుకునేందుకు సాంకేతిక పరిజ్ఞానం ఎంతగానో ఉపయోగపడుతుందని కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ తెలిపారు. కర్నూలు లో మలబార్ గోల్డ్ సంస్థ ఇఉటర్ విద్యార్థులకు స్కాలర్ షిప్ లను అందజేశారు. కర్నూలు కేవీఆర్ ప్రభుత్వ కళాశాలలో నిర్వహించిన ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా జేసి మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చదివే అమ్మాయిలకు సీఎస్ఆర్ నిధుల కింద పదివేల రూపాయలు ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం పెరగడంతో మారుమూల ప్రాంతాల విద్యార్థులు సైతం అత్యున్నత పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరుస్తూన్నారని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఉన్నత లక్ష్యం తో పాటు సెల్ ఫోన్ లేదా ల్యాప్ టాప్, ఇంటర్నెట్ సౌకర్యం ఉంటే విద్యార్థులు ఎలాంటి కోచింగ్ లేకున్నా వారి స్వప్నం నెరవేర్చుకోవచ్చని తెలిపారు. తాను కుడా అదేవిధంగా చదివి కలెక్టర్ అయినట్లు విద్యార్థులకు తెలిపారు. ఈకార్యక్రమంలో కేవీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, ఇంటర్ ప్రాంతీయ అధికారి లాలప్ప , మాలబార్ గోల్డ్ ప్రతినిధి నూరుల్లా, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరు నియోజకవర్గంలో ఉరుములు, మెరుపులతో వర్షం ? ఉక్కపోతకు ఉపశమనం..

కందనవోలు న్యూస్:కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో మంగళవారం మధ్యాహ్నం మూడు గంటల తర్వాత ఒక్కసారిగా వాతావరణం మారింది. ఉరుములు, మెరుపులతో పాటు ఈదురు గాలులు వీచి పలుచోట్ల వర్షం కురిసింది.



గత కొన్ని రోజులుగా తీవ్రమైన ఎండలతో ఉక్కపోతకు గురైన ప్రజలు ఈ వర్షంతో కాస్త ఊరట పొందారు. వేడి తగ్గడంతో ప్రజలు ఊపిరి పీల్చుకుంటూ ఉపశమనం వ్యక్తం చేశారు. కొన్ని ప్రాంతాల్లో గాలివాన కారణంగా చిన్నపాటి ఇబ్బందులు ఎదురైనప్పటికీ, మొత్తంగా ఈ వర్షం ప్రజలకు చల్లదనాన్ని అందించింది.

## రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా ఈద్ మిలాప్

### ముఖ్య అతిథిగా హాజరైన మంత్రివర్యులు టీజీ భరత్ గుప్తా




కందనవోలు కర్నూలు పవిత్ర రంజాన్ పండుగ తరువాత రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్ ఏర్పాటు చేసిన ఈద్ మిలాప్ కార్యక్రమం పట్టణంలోని ఉర్దూ ఘర్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రివర్యులు టీజీ భరత్ గుప్తా నిర్వాహకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా ఆహ్వానించారు. ఆయన రాక వేడుకకు మరింత శోభను తీసుకొచ్చింది. కార్యక్రమానికి హాజరైన వారందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. మతసామరస్యానికి ప్రతీకగా ఈద్ మిలాప్ ను నిర్వహించడం అభినందనీయమన్నారు. వేడుకలో రుచికరమైన భోజనాన్ని ఏర్పాటు చేసి ఆప్యాయతలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు, వివిధ వర్గాల ప్రముఖులు, మాజీ కార్పొరేటర్లు, పోలీసులు, మీడియా ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

## మద్దికెరలో బీజేపీ "దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్" శిక్షణ శిబిరం..



కందనవోలు న్యూస్:పత్తికొండ తాలూక పరిధిలోని మద్దికెర గ్రామంలో డిపి ఏపీ కమ్యూనిటీ హాల్‌లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో "పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్" శిక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు కుల్లూరు శంకర్ బాబు యువరాజ్ నాయకత్వంలో జరిగిన ఈ శిబిరంలో పార్టీ రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు ముఖ్య వక్తలుగా పాల్గొన్నారు.పార్టీ సంస్థాగత నిర్మాణం, పర్యావరణ పరిరక్షణ, కేంద్ర ప్రభుత్వ పథకాలు, కార్యకర్తల బాధ్యతలు వంటి అంశాలపై వక్తలు వివరణ ఇచ్చారు. పార్టీ కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని నాయకులు సూచించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు కార్యకర్తలకు శిక్షణతో పాటు రాజకీయ అవగాహన పెంపొందించుకోవాలని సూచించగా, గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యక్తిగత వివాదం ఘర్షణకు దారి ? గొడ్డలితో దాడి, వ్యక్తికి తీవ్ర గాయాలు..



కందనవోలు న్యూస్:కర్నూలు జిల్లా హ్పాలగుంద మండలం నెరనికి తండా గ్రామంలో వ్యక్తిగత వివాదం హింసాత్మకంగా మారి దారుణ ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రాము నాయక్‌పై అదే గ్రామానికి చెందిన రాఘవేంద్ర నాయక్ గొడ్డలితో విచక్షణ రహితంగా దాడి చేసినట్లు సమాచారం. తీవ్రంగా గాయపడిన రాము నాయక్‌ను గ్రామస్తులు వెంటనే ఆదోని ఏరియా ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమంగా ఉండటంతో కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.ఈ ఘటన అనంతరం నిందితుడు పోలీసులకు లొంగిపోయినట్లు తెలుస్తోంది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గతంలో ఉన్న వివాదాల కోణంలో కూడా విచారణ కొనసాగుతోంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వార్షికోత్సవం లేకుండానే ఫీజు వసూలు?.. ఆలూరు శ్రీ చైతన్య స్కూల్‌లో ఉద్రిక్తత..

కందన వోలు న్యూస్:ఆలూరు పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో వార్షికోత్సవం పేరుతో వసూలు చేసిన నగదు తిరిగి ఇవ్వకపోవడంపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. 2025 విద్యా సంవత్సరానికి సంబంధించిన వార్షికోత్సవం నిర్వహించకపోయినా, ముందుగానే విద్యార్థుల నుంచి సేకరించిన మొత్తాన్ని ఇప్పటివరకు రీఫండ్ చేయకపోవడం వివాదానికి దారి తీసింది.ఈ విషయంపై స్కూల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌ను ప్రశ్నించిన తల్లిదండ్రులకు సరైన సమాధానం లభించకపోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. డబ్బులు మేనేజ్‌మెంట్‌కు ఇచ్చారు, వారినే సంప్రదించండి అనే సమాధానం ఇవ్వడం పట్ల వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.వార్షికోత్సవం జరగనందున తాము చెల్లించిన మొత్తాన్ని వెంటనే తిరిగి ఇవ్వాలని లేదా ఫీజుల్లో సర్దుబాటు చేయాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. సమస్యను పరిష్కరించకపోతే జిల్లా విద్యాశాఖాధికారి ఫిర్యాదు చేసి పాఠశాల ఎదుట ఆందోళ చేవడతామని హెచ్చరించారు.



# మండల ప్రజల మన్ననలు పొందిన రామగంగాధరరెడ్డి యాదవ్.:తాహసిల్దార్ రామచంద్రుడు



కందనవోలు ప్రతినిధి లింగాల: ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పదు అన్న సత్యాన్ని మరోసారి గుర్తు చేస్తూ, లింగాల మండలం తాసిల్దార్ బి. రామచంద్రుడు ఒక మంచి ఉద్యోగి వెళ్లిపోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు.పెద్దకూడాల వీఆర్వోగా పని చేస్తూ, లింగాల మండలం రెవెన్యూ కార్యాలయంలో ఇన్‌చార్జ్ ఆర్ఐగా విధులు నిర్వహించిన డాక్టర్ వై. రామ గంగారెడ్డి యాదవ్ సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి పొంది సింహాద్రిపురం మండలం తాసిల్దార్ కార్యాలయంలో విధులు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సహచర ఉద్యోగులు ఆయనకు హృదయపూర్వక వీడ్కోలు సమావేశం ను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ బి.రామచంద్రుడు మాట్లాడుతూ, లింగాల మండలం ప్రజలు ఒక మంచి ఉద్యోగి సేవలకు దూరమవడం బాధాకరమన్నారు. ఒకే మండలంలో 14 సంవత్సరాలు నిరంతరాయంగా పని చేయడం అంత సామాన్య విషయం కాదు,నాయకులతో గానీ, ప్రజలతో గానీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా, సమయానుకూలంగా, స్పష్టతతో, అందరికీ అందుబాటులో ఉంటూ మండలంలో మంచి పేరు తెచ్చుకున్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నాను అని తహసిల్దార్ రామచంద్రుడు అన్నారు.డిప్యూటీ తాహసిల్దార్ పి. నరేంద్ర మాట్లాడుతూ, గంగాధర రెడ్డి యాదవ్ మండలంలో కూడా ఎంతో కాలం పని చేశారు. పని చేసే సమయంలో ఎలాంటి తప్పులు చేయకుండా మంచి పేరు తెచ్చుకున్నారు. పెద్దకూడాల వీఆర్వోగా, ఇన్‌చార్జ్ ఆర్ఐగా కూడా అదే స్థాయి సేవ చేశారు. పదోన్నతి పొంది సింహాద్రిపురం వెళ్తున్నారు. అక్కడ కూడా మంచి ఆదరణ, అభిమానంతో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నాను అని తెలిపారు.వీడ్కోలు సమావేశంలో మాట్లాడిన సీనియర్ అసిస్టెంట్ డాక్టర్ వై. రామగంగాధరరెడ్డి యాదవ్ మాట్లాడుతూ లింగాల మండలం ప్రజలు, నాయకులు, సహచరులు ఇచ్చిన అపారమైన అభిమానం, ఆదరణను ఎన్నటికీ మరువలేను. 14 సంవత్సరాలు ఒకే మండలంలో పని చేయడం అనేది అరుదైన అదృష్టం. ఏ ఉద్యోగికీ ఇంత కాలం ఒకే చోట పని చేయడం సాధ్యం కాదు. ఇక్కడి నాయకులు, ప్రజల అభిమానంతో ఎలాంటి మచ్చ లేకుండా, వారికి దగ్గరగా ఉంటూ విధులు నిర్వహించగలిగాను. ఈ ప్రాంతం వదిలి వెళ్లాలంటే బాధగానే ఉంది, కానీ ఉద్యోగ బాధ్యతలు తప్పవు. ఇక్కడి సిబ్బంది అందించిన పూర్తి సహాయ సహకారాల వల్లే ఇంత కాలం సునాయాసంగా పని చేయగలిగాను. కొత్త మండలంలో కూడా నాయకులు, ప్రజల అభిమానంతో, సహచరులతో కలిసి మంచి సేవ చేస్తాను అన్నారు.సహచర సిబ్బంది మాట్లాడుతూ రామగంగాధరరెడ్డి యాదవ్ పదోన్నతి పొందడం సంతోషమైన విషయమే, కానీ మండలం వదిలి వెళ్లడం బాధాకరం. కష్ట సమయాల్లో కూడా భరోసాగా నిలబడి, మమ్మల్ని ముందుకు నడిపించిన మంచి అధికారి ఆయన. ఆయన సేవలు ఎప్పటికీ మరువలేము అని తమ భావాలు వ్యక్తం చేశారు.ఈ వీడ్కోలు సమావేశం ఉద్యోగుల మధ్య ఉన్న స్నేహబంధాలు, పరస్పర గౌరవాన్ని మరోసారి గుర్తు చేసింది. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ రహదారులు భూసేకరణ నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలి:జిల్లా కలెక్టర్ డా,,ఎస్. వెంకటేశ్వర్


కందనవోలు తిరుపతిజాతీయ రహదారులు పనులు,శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-1,2, స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్పైపు లైన్ పనులు,ఏ డీబి రోడ్డులు, దుగ్గరాజపట్నం పనులు, ఏపీఐఐసీ సంబంధించి శ్రీ సిటీలోని ఎల్జి కంపెనీకి సంబంధించి పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులపై సమీక్షా పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక బద్దంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు తో కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మిని సమావేశ మందిరంలో జాతీయ రహదారులు, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పనులు, శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-2,స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, అంశాలు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, ఏ డీబి రోడ్డులపై నిర్మాణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో తిరుపతి, నెల్లూరు, రైల్వే ప్రాజెక్టు అధికారి జె ఈ ప్రభాకర్, సదరన్ రైల్వే ఈ ఈ శేఖర్, ఈ ఈ ఇరిగేషన్ సంబంధిత మండలాల తహసీల్దార్లు, కాంట్రాక్టర్లు,తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... శ్రీ సిటీ ఫేజ్ -2, ఏ పి ఐ ఐ సి లోని ఎల్ జి ఫేజ్ -1,2, కొల్లాడం, ఇరుగుళం,పెద్దేటిపాకం,రాళ్లకుప్పం, శ్రీ సిటీ ఫేజ్ -1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ భూసేకరణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ కోర్టు కేసులను కూడా త్వరగా పరిస్కారం అయ్యేలా చూడాలన్నారు. వెబ్ ల్యాండ్ పై వున్న సమస్యలను సత్వరమే పరిస్కారం చేసే విధంగా చర్యలు






తీసుకోవాలన్నారు. తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైపు లైను పనులు, ఆరు లైన్ల రహదారులు నిర్మాణం, నాయుడుపేట-రేణిగుంట, , రేణిగుంట- కడప రేణిగుంట నుండి చెన్నై రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్యాకేజీ 2,3,4 జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయంతో చేసుకొని నాణ్యత తో పనులు పూర్తి కావాలని అన్నారు. ఎయిర్పోర్ట్, ఇస్రో, కరకంబాడి, ఎమ్ ఐ జి లే అవుట్ తిమ్మాజి కండ్రిగ, పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలను ఆదేశించారు. అలాగే ఆర్ అండ్ బి , పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఇరిగేషన్ ఫారెస్ట్, జల వనరుల శాఖ అధికారులు అందరూ కలసి సమన్వయంతో పెండింగ్ పనులను నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలన్నారు. ఏపీఐఐసీ ప్యాకేజీ 5, ఎడిబి రోడ్లు పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారుఈ సమావేశంలో తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట ఆర్డీఓలు రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి ,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భరత్ నాయక్, గీతాంజలి ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ అరుణ్ కుమార్, చెన్నై నేషనల్ హైవే పి డి రవీంద్రనాథ్, శ్రీ సిటీ మేనేజర్ భగవాన్,సంబంధిత తహసీల్దార్లు, డెప్యూటీ తహసీల్దార్లు , సెక్షన్ అధికారులు భాస్కర్, శివప్రసాద్, శిరీష భూసేకరణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఏపీ రాష్ట్ర గవర్నర్





కందనవోలు తిరుమలతిరుమల శ్రీవారిని మంగళవారం ఏపీ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు.ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న గవర్నర్‌ను టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, సీవీఎస్వో మురలీకృష్ణ సాదరంగా అహ్వానించగా, అర్చక బృందం ఇస్తికఫాల్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.దర్శనానంతరం రంగనాయకుల మండపంలో ఎస్.అబ్దుల్ నజీర్ వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఈవో, అదనపు ఈవోలు తీర్థప్రసాదాలు, శ్రీవారి చిత్రపటం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథం, విజివో శ్రీ రామ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు

# ఏప్రిల్ 12 న చిత్తూరులో జరిగే ఏఐటీయూసీ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి.. -యస్ నాగరాజు

కందనవోలు,చిత్తూరు :-మున్సిపల్ కార్పొరేషన్ పర్మనెంట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం చిత్తూరు నాగయ్య కళాక్షేత్రం ఆవరణంలో పెర్మనెంట్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ నాయకుల అధ్యక్షతన జరిగిందిసమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు యస్.నాగరాజు, ఏ ఐ టి యు సి జిల్లా కార్యదర్శి టి కోదండయ్య లు మాట్లాడుతూ అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటియుసి స్వాతంత్ర ఉద్యమ కాలంలో భారత దేశంలోనే మొట్టమొదటిగా ఆవిర్భవించిన కేంద్ర కార్మిక సంఘం ఏఐటీయూసీ అని కొనియాడారు బ్రిటిష్ సామ్రాజ్యవాదుల దోపిడీని వ్యతిరేకిస్తూ దేశ స్వతంత్రం స్వాతంత్రం స్వాతంత్ర్యం సోషలిస్టు సమాజ స్థాపన కోసం 1920లో అక్టోబర్ 31న బొంబాయిలో మహా నగరం ఆవిర్భవించిన కార్మిక సంఘానికి ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు లాలా లజపతిరాయ్ తొలి అధ్యక్షులుగా పని చేశారని, బాలగంగాధరతిలక్ ఈ సంస్థకు పునాదులు వేశారని, జవహర్లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, దివాన్ చమన్లాల్,ఎన్. ఎం. జోషి,వి.వి.గిరి, ఎస్. ఏ.డాంగే,ఎస్. ఎస్. మిరాజ్ కార్, ఇంద్రజిత్ గుప్తా, చతురాన్ మిశ్రా, ఎం.ఎస్. కృష్ణన్, హోమీ దాజి,ఏ. బి.బర్దన్,కె.ఎల్. మహేంద్ర, చిత్తరంజన్, గురుదాస్ గుప్తా వంటి దేశభక్తులు నాయకత్వం వహించిన ఏఐటీయూసీ జిల్లా మహాసభలు ఏప్రిల్ 12 న చిత్తూరు నగరంలో జరిగే మహాసభలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని రానున్న మూడు సంవత్సరాల కాలంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం వేతనాలు పెంపు కోసం కార్మిక హక్కులను సాధించుకోవడం కోసం 12న జరిగే మహాసభలో చర్చించి భవిష్యత్తు కార్యచరణ రూపొందించుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటానికి సన్నద్ధం కావడానికి ఏఐటియుసి జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారుసమావేశంలో ఏఐటీయూసీ నాయకులు పి.రఘు, పి.గజేంద్రబాబు చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పర్మనెంట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులుమంగమ్మ,సులోచన,తులసి, సుగుణ, రాణి,జయశంకర్,వాసు, లోకనాథం,వినాయక, సుబ్రహ్మణ్యం,శ్రీనివాసులు,సురేష్,ఈశ్వర,రమణి, బుల్లెమ్మ,వినాయకమ్మ,మునిరత్నం, వినోద్ కుమార్, రంజిత్, సామెల్, రామనాథం,వెంకటేష్,మురుగయ్య తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు.


తిరుపతి మార్చి 31 కందనవోలు – తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఉత్తర్వుల మేరకు, తిరుపతి ట్రాఫిక్ డీఎస్పీ రామకృష్ణ ఆచారి పర్యవేక్షణలో, తిరుపతి పట్టణంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించాలనే లక్ష్యంతో విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో త్రాగి వాహనాలు నడుపుతున్న వాహనదారులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించగా, మొత్తం 30 మంది వాహనదారులపై కేసులు నమోదు చేసారు. కోర్టు కఠిన చర్యలు తీసుకోని వాహన తనిఖీల్లో పట్టుబడిన 30 మంది వాహనదారులపై కోర్టులో ధనలక్ష్మి విచారణ జరిపి, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై శిక్షలు విధించారు. కోర్టు ఆదేశాల ప్రకారం, 30 మంది వాహనదారులపై ఒక్కొక్కరికి రూ. 10,000 చొప్పున జరిమానా విధించింది. మొత్తం రూ. 3,00,000 జరిమానా వసూలు చేయడం జరిగింది. పోలీసులు ప్రజలకు సూచనలు చేస్తూ మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, తమ ప్రాణాలను మరియు ఇతరుల ప్రాణాలను కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి తనిఖీలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని, చట్ట ఉల్లంఘనలకు ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు.

# వైభవంగా శ్రీవారికి స్నపన తిరుమంజనం ఏప్రిల్ 1న పౌర్ణమి గరుడసేవ రద్దు.

తిరుపతి మార్చి 31 కందనవోలు తిరుమలలోని వసంతోత్సవ మండపంలో శ్రీవారి సాలకట్ల వసంతోత్సవాలలో భాగంగా రెండవ రోజైన మంగళవారం శ్రీదేవి భూదేవి సమేతంగా మలయప్పస్వామి స్నపన తిరుమంజనం వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో అభిషేకం చేశారు. ఆ తరువాత స్వామి, అమ్మవార్లు సాయంత్రం అక్కడినుండి బయల్దేరి ఊరేగింపుగా శ్రీవారి ఆలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి, టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.ఏప్రిల్ 1న పౌర్ణమి గరుడసేవ రద్దుశ్రీవారి ఆలయంలో ఏప్రిల్ 1వ తేదీన పౌర్ణమి గరుడసేవను టీటీడీ రద్దు చేసింది. ప్రతినెలా పౌర్ణమి సందర్భంగా శ్రీవారికి గరుడ సేవ నిర్వహిస్తున్న విషయం విదితమే.శ్రీవారి వార్షిక వసంతోత్సవాలు జరుగుతున్న కారణంగా పౌర్ణమి గరుడసేవ రద్దయింది. ఈ విషయాన్ని భక్తులు గమనించగలరు.

**ఏపీ సచివాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలపైన 22 ఏ, రిసర్వే, రెవెన్యూ క్లినిక్, పీజీఆర్ఎస్, పీపీబి మ్యుటేషన్,పీపీబి డిస్ట్రిబ్యూషన్, ఐవిఆర్ఎస్ తదితర అంశాలపై సమీక్షా సమావేశం సి ఎల్ ఏ) చీఫ్ సెక్రటరీ జి.జయలక్ష్మి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.**




కందనవోలు తిరుపతి మంగళవారం ఉదయం ఏపీ సచివాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి 22 ఏ, రిసర్వే, రెవెన్యూ క్లినిక్, పీజీఆర్ఎస్, పీపీబి మ్యుటేషన్,పీపీబి డిస్ట్రిబ్యూషన్, ఐవిఆర్ఎస్ తదితర అంశాలపై చీఫ్ కమిషనర్ ఆఫ్ లాండ్ అడ్మినిస్ట్రేషన్ (సి సి ఎల్ ఏ) చీఫ్ సెక్రటరీ జి.జయలక్ష్మి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.తిరుపతి జిల్లా కలెక్టరేట్ నుండి వర్చువల్ గా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు, ఆర్డీఓలు తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భరత్ నాయక్, అనురాధ, గీతాంజలి , ల్యాండ్ అండ్ సర్వే అధికారి అరుణ్ కూమర్, సంబంధిత సెక్షన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రీల్స్ పిచ్చి..

**ఐదవ అంతస్తునుంచి కిందపడి ప్రాణాలు కోల్పోయిన బాలిక**

తిరుపతి,తిరుపతి అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలో, రాజారెడ్డి నగర్లో సాయి నివాస్ అపార్ట్మెంట్లో వుంటున్న పుష్ప (13) ఐదవ అంతస్తునుంచి కిందపడి ప్రాణాలు కోల్పోయింది. తండ్రి ధను బహదూర్. నేపాల్ దేశానికి చెందిన వారు కాగా, జీవనోపాధి కోసం ఇక్కడికి వలస వచ్చి, సాయి నివాస్ అపార్ట్మెంట్లో వాచ్మెన్గా పనిచేస్తూ అక్కడే నివసిస్తున్నారు. సోమవారం రాత్రి సోషల్ మీడియా వీడియోలు (రీల్స్) చిత్రీకరిస్తూకింద పడి మృతి చెందింది. పుష్ప కనిపించక పోవడంతో తల్లి కాజల్ వెతుకుతూ ఉండగా అపార్ట్మెంట్ ఐదు అంతస్తుల భవనం నుంచి పడినట్లు గుర్తించింది. ఈ ఘటనపై అలిపిరి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది. మృతదేహాన్ని పోస్టుమార్టం కు తరలించారు.

# జూన్‌లో డ్రగ్ డిటెక్షన్ స్పెషల్ డ్రైవ్



కందనవోలు ఎన్టీఆర్ ఆరోగ్యకర, ఆనందదాయక, సుసంపన్న స్వర్ణాంధ్ర సాకారం దిశగా చేస్తున్న కృషిలో భాగంగా జిల్లాను డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దేందుకు డ్రగ్స్‌పై దండయాత్ర 2.0 త్వరలో ప్రారంభమవుతుందని, జూన్‌లో విద్యాసంస్థలు, హాట్‌స్పాట్‌ల్లో డ్రగ్ డిటెక్షన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు వెల్లడించారు. సమాజ హితం కోసం చేసే ఈ ప్రయత్నంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ సమన్వయం, నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నియంత్రణ, దుష్ప్రభావాలు, అవగాహన కార్యక్రమాల నిర్వహణ, కౌన్సెలింగ్ సేవలు తదితరాలపై మంగళవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం జరిగింది. పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు, సమన్వయ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరైన ఈ సమావేశంలో డ్రగ్స్‌పై దండయాత్ర విజయం, జిల్లాలో నిర్వహిస్తున్న విస్తృత అవగాహన కార్యక్రమాలు, ఈగల్ ఆపరేషన్స్, డీ అడిక్షన్ కేంద్రం సేవలు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం, ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్, హాట్‌స్పాట్స్ తనిఖీలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు ఒక వ్యక్తిని మాత్రమే కాదు.. మొత్తం కుటుంబాన్ని, సమాజాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తాయని.. డ్రగ్స్ ఆనవాళ్లను సమూలంగా తొలగించే సంకల్పంతో ఈగల్, పోలీస్, రెవెన్యూ, విద్య, వైద్య ఆరోగ్యం తదితర సమన్వయ శాఖల

**విద్యాసంస్థలు, హాట్ స్పాట్‌ల్లో విస్తృత కార్యాచరణ**
**మాదకద్రవ్య రహిత జిల్లాకై డ్రగ్స్‌పై దండయాత్ర 2.0**
**సమాజ హిత ప్రయత్నంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి**
**తాత్కాలిక మత్తుతో విలువైన జీవితం చిత్తు**
**రాత్రి వేళల్లో అత్యాధునిక డ్రోన్లతో ప్రత్యేక నిఘా**
**ప్రత్యేక బృందాలు, ఈగల్ క్లబ్‌లు క్రియాశీలం కావాలి**
**1972 టోల్‌ఫ్రీ నంబరుపై విస్తృత అవగాహన కల్పించాలి**
**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు**



భాగస్వామ్యంతో పెద్దఎత్తున నిర్వహించిన డ్రగ్స్‌పై దండయాత్ర విజయవంతమైందని.. ఈ కార్యక్రమం స్ఫూర్తితో డ్రగ్స్‌పై దండయాత్ర 2.0ను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని గుర్తించిన 150 హాట్‌స్పాట్‌ల్లో కీలకమైన ప్రాంతాల్లో రాత్రిపూట కూడా అత్యాధునిక నైట్ విజన్ డ్రోన్లతో నిఘా ఉంచాలని సూచించారు. మాదక ద్రవ్యాలపై పోరులో స్వచ్ఛంద సంస్థలు కూడా కీలక భాగస్వాములవుతున్నాయని.. 1972 టోల్‌ఫ్రీ నంబరుపైనా విస్తృత ప్రచారం కల్పించాల్సిన అవసరముందని పేర్కొన్నారు. మాదకద్రవ్య సమాజ నిర్మాణంలో ప్రతిఒక్కరూ చేయిచేయి కలపాల్సిన ఆవశ్యకత ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు, ఈగల్ స్టాల్స్‌తో ప్రజాబాహుళ్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు కూడా చేపట్టాలని ఆదేశించారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అడుగులు:×సీపీ ఎస్వీ రాజశేఖరబాబుసమాజాన్ని ఛిద్రం చేసే మాదకద్రవ్యాల సమూల నిర్మూలనకు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అడుగులు వేస్తున్నామని, వినూత్న కార్యక్రమాలతో ఉద్యమంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సీపీ ఎస్వీ రాజశేఖరబాబు తెలిపారు. హాట్‌స్పాట్ ప్రాంతాలతో పాటు రైల్వేస్టేషన్, బస్టాండ్ తదితర ప్రాంతాల్లోనూ నిఘా పెంచామని పేర్కొన్నారు. ఇవి మంచి ఫలితాలు ఇస్తున్నాయని.. వీటి స్ఫూర్తితో మరిన్ని వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో డీసీపీ కేజీవీ సరిత, జిల్లా విభిన్న ప్రతిభావంతులు, టీజీ, వయోవృద్ధుల సంక్షేమ అధికారి వాద్రేవు కామరాజు, ఈగల్ అధికారులు ఎం.రవీంద్ర, ఎం.వీరాంజనేయులు, విజయవాడ ఆర్‌డీవో టీవీ సతీష్, సమన్వయ శాఖల అధికారులతో పాటు ఆకర్ష ఫౌండేషన్ సైకాలజిస్టులు డా. శంకర్‌రావు, డా. టీఎస్‌రావు, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్, నవజీవన్ బాల్ భవన్, హెల్త్ కేర్ అండ్ సోషల్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు, జిల్లా యువజన సర్వీసులు, సంక్షేమ శాఖ ముఖ్యకార్యనిర్వహణ అధికారి డా. కొల్లేటి రమేష్ హాజరయ్యారు.

# ఘనంగా పదవీ విరమణ సన్మాన కార్యక్రమం





కందనవోలు విజయవాడ సమాచార పౌర సంబంధాల శాఖలో సుదీర్ఘ కాలం సేవలందించిన ఉప కార్యనిర్వాహక సమాచార ఇంజనీర్ డి. నాగేశ్వర రావు, సహాయ సమాచార ఇంజనీర్ టి. నాగేశ్వర రావుల పదవీ విరమణ సన్మాన కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేషన్ బ్లాక్‌లోని సమాచార పౌర సంబంధాల శాఖ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.?అడిషనల్ డైరెక్టర్ ఎల్. స్వర్ణలత, చీఫ్ ఇంజనీర్ ఓ.మధుసూదన్ మాట్లాడుతూ, పదవీ విరమణ పొందుతున్న ఇద్దరు అధికారులు శాఖాభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. ?డి.నాగేశ్వర రావు, టి. నాగేశ్వరావులు గత 38 ఏళ్లుగా శాఖలో వివిధ హోదాల్లో పనిచేశారని, క్షేత్రస్థాయిలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొని నిబద్ధతతో విధులు నిర్వర్తించారని గుర్తు చేసుకున్నారు. ?పూర్వపు రోజుల్లో మారుమూల గ్రామాలకు వెళ్లి రేడియో, టీవీ సెట్లను రిపేర్ చేయడం, పబ్లిక్ అడ్రస్ (ఖం) సిస్టమ్స్ ఏర్పాటు చేయడంలో వారికున్న అంకితభావాన్ని వక్తలు ప్రశంసించారు.ప్రజలతో,తోటి అధికారులతో మంచి సమన్వయం (ఖఖీ ఖీవశ్రీజీబితినీనిబ) పాటిస్తూ, క్లిష్ట సమయాల్లో తక్షణమే స్పందించే తత్వం వారి ప్రత్యేకత అని పేర్కొన్నారు.?అనంతరం పదవీ విరమణ పొందుతున్న అధికారులను ఘనంగా సన్మానించి, వారి విశ్రాంత జీవితం ఆరోగ్యంగా, ప్రశాంతంగా సాగాలని సహోద్యోగులు ఆకాంక్షించారు.కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్లు పి.కిరణ్ కుమార్, ఐ. సూర్యచంద్రరావు, డిప్యూటీ డైరెక్టర్లు బి. పూర్ణచంద్రరావు, డి రమేష్, పి. వెంకట్ రాజ్ గౌడ్, ఆర్‌ఐఈ లు కృష్ణారెడ్డి, శ్రీధర్ రెడ్డి, నాగరాజు, సహాయ సంచాలకులు నారాయణ రెడ్డి, రాజశేఖర్, వీరభద్రరావు, తిరుపాల్, మోహన్ రావు, అకౌంట్స్ ఆఫీసర్ సుదర్శన్, జే ఏ ఓ నాగరాజు, పీఆర్వో రాంబాబు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# యనమల రిటైర్మెంటేనా..

కాకినాడ మార్చి 31, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీలో అత్యంత కీలకమైన నేతగా, మేధావిగా, వ్యూహకర్తగా వెలుగొందిన యనమల రామకృష్ణుడు రాజకీయ ప్రస్థానం ఇప్పుడు ఒక కీలక మలుపులో ఉన్నట్లు కనిపిస్తోంది. నాలుగు దశాబ్దాలకు పైగా రాజకీయాల్లో ఓ వెలుగు వెలిగిన ఆయన, తాజాగా కాకినాడలో చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో పెను చర్చకు దారితీశాయి. "పదవుల కోసం నేను ఎవరినీ సాయం కోరలేదు.. భగవంతుడు అనుకున్నదే మన జీవితంలో జరుగుతుంది" అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు, ఆయన రాజకీయ విశ్రాంతికి సంకేతాలా అనే అనుమానాలను బలపరుస్తున్నాయి.టీడీపీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు యనమల రామకృష్ణుడు పార్టీలో అగ్రస్థానంలో ఉంటూ వచ్చారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా, అసెంబ్లీ స్పీకర్‌గా ఆయన రికార్డు సృష్టించారు. చంద్రబాబుకు నమ్మినబంటుగా, పార్టీకి ఆర్థిక, రాజ్యాంగ పరమైన అంశాల్లో దిశానిర్దేశం చేస్తూ వచ్చారు. ఇటీవల ఎమ్మెల్సీగా ఆయన పదవీ కాలం ముగిసే వరకు ఏదో ఒక పదవిలో ఉంటూనే ఉన్నారు. అయితే, ఎమ్మెల్సీ గడువు ముగిసిన తర్వాత పార్టీ అధిష్టానం ఆయనకు తదుపరి ఏ బాధ్యత అప్పగించలేదు.యనమల రామకృష్ణుడు రాజ్యసభకు వెళ్లాలని ఆకాంక్షిస్తున్నట్లు పార్టీ వర్గాల్లో ఎప్పటి నుంచో ప్రచారం జరుగుతోంది. ఢిల్లీ స్థాయిలో పార్టీ వాణిని వినిపించేందుకు తనకున్న అనుభవం ఉపయోగపడుతుందని ఆయన భావించారు. కానీ, ప్రస్తుత రాజకీయ సమీకరణాల దృష్ట్యా అధిష్టానం ఆ దిశగా ఆలోచించడం లేదని స్పష్టమవుతోంది. "రాజ్యసభ అడిగితే వచ్చేది కాదు.. మనం అనుకున్నది భగవంతుడు చేయడు" అని యనమల అనడం వెనుక, తనకు పదవి దక్కదని ఆయన ముందే గ్రహించారా అనే చర్చ మొదలైంది. "ఇంకా నాకు పదవి ఇవ్వండి.. నేను పరిగెడతాను అని అడగలేను" అని చెప్పడం ద్వారా ఆయన తన అసహనాన్ని లేదా వైరాగ్యాన్ని ప్రదర్శించినట్లు కనిపిస్తోంది.యనమల రాజకీయ గ్రాఫ్ తగ్గడానికి ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలు కూడా



కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు. కాకినాడ సెజ్ భూములపై ఆయన చేసిన వ్యాఖ్యలు సొంత పార్టీని ఇరకాటంలో పెట్టాయి. ఇది అధిష్టానానికి కొంత అసంతృప్తి కలిగించిందని సమాచారం. ఇటీవల హైదరాబాద్‌లో ఆయన అల్లుడు ఒక డ్రగ్స్ కేసులో పట్టుబడడం యనమల ప్రతిష్ఠను దెబ్బతీసింది. రాజకీయంగా క్లీన్ ఇమేజ్ ఉన్న ఆయనకు, ఈ ఘటన వ్యక్తిగతంగా, రాజకీయంగా పెద్ద ఎదురుదెబ్బగా మారింది."పార్టీ మనుగడ కోసం శత్రువులకు కూడా సాయం చేశాను" అని యనమల అనడం ద్వారా పార్టీ పట్ల తనకున్న నిబద్ధతను చాటుకుంటూనే, తన సేవలకు తగిన గుర్తింపు లభించలేదనే ఆవేదనను వెలిబుచ్చినట్లు అనిపిస్తోంది. 44 ఏళ్లుగా పార్టీ తనను పోషించిందని చెప్పడం ద్వారా కృతజ్ఞత చాటుకున్నప్పటికీ, భవిష్యత్తులో తనకు ప్రత్యక్ష రాజకీయ పదవులు ఉండకపోవచ్చనే వాస్తవాన్ని ఆయన జీర్ణించుకున్నట్లు తెలుస్తోంది.పార్టీ వర్గాల సమాచారం ప్రకారం.. టీడీపీ ఇప్పుడు యువ రక్తాన్ని ప్రోత్సహించే దిశగా అడుగులు వేస్తోంది. సీనియర్లకు గౌరవప్రదమైన స్థానం కల్పిస్తూనే, క్రియాశీలక పదవుల నుంచి వారిని తప్పించి కొత్త వారికి అవకాశం ఇవ్వాలని భావిస్తోంది. ఈ క్రమంలోనే యనమలకు ఇక 'రాజకీయ విశ్రాంతి' తప్పదని ఆయన సన్నిహితులు సైతం గుసగుసలాడుకుంటున్నారు.మొత్తానికి, కాకినాడ వేదికగా యనమల చేసిన ఈ భావోద్వేగ వ్యాఖ్యలు ఒక సుదీర్ఘ రాజకీయ అధ్యాయం ముగింపునకు నాందిగా కనిపిస్తున్నాయి. అడగకుండానే పదవులను పొందిన యనమల, ఇప్పుడు అడిగినా దక్కని పరిస్థితిని ముందే పసిగట్టి గౌరవప్రదంగా తప్పుకోవడమే మేలని భావిస్తున్నారా? కాలమే సమాధానం చెప్పాలి.

# చట్టబద్ధత అడుగులు

విజయవాడ, మార్చి 31, చట్టబద్ధత దిశగా అడుగులు పడుతున్నాయి. ఏపీ అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశమై అమరావతి ఏకైక రాజధానిగా గుర్తించాలని కేంద్రానికి ప్రతిపాదిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. 2014 విభజన చట్టాన్ని సవరిస్తూ.. అమరావతిని కదిలించలేని స్థితిలో చట్టబద్ధత తేవాలన్న ప్రయత్నంలో చంద్రబాబు సర్కారు ఉంది. అందుకే తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించారు. కేంద్ర ప్రభుత్వం సైతం వీలైనంత త్వరగా ఈ తీర్మానాన్ని పార్లమెంట్లో ప్రవేశపెట్టి.. ఓకే చేయించే ప్రయత్నంలో ఉంది. అయితే ఇప్పుడు ఈ ప్రక్రియను ఢిల్లీ స్థాయిలో కీలక నేత ఒకరు పర్యవేక్షిస్తున్నట్లు తెలుస్తోంది. ఆయనే మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు. ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వం తో ప్రత్యుత్తరాలు జరుపుతూ.. వీలైనంత త్వరగా అమరావతికి చట్టబద్ధత కల్పించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నారు. ఏప్రిల్ 1న కేంద్ర క్యాబినెట్ ఆమోదం.. ఆ వెంటనే పార్లమెంట్లో ప్రవేశపెట్టి ఆమోదించేలా కార్యచరణ సిద్ధం చేస్తున్నారు. అయితే ఇప్పుడు వెంకయ్య నాయుడు సేవలను దీనికోసం ఉపయోగిస్తుండటం మాత్రం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ రాష్ట్ర రాజధాని కి లేని చట్టబద్ధత అమరావతికి అత్యంత ఆవశ్యం అని కేంద్రానికి చెప్పడంలో వెంకయ్య నాయుడు కీలకపాత్ర పోషించినట్లు సమాచారం.బిజెపిలో కీలక పాత్ర పోషించారు వెంకయ్య నాయుడు కానీ రెండోసారి బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ అధికారంలోకి వచ్చిన తరువాత అనూహ్య నిర్ణయాలు వచ్చాయి. అందులో భాగంగా వెంకయ్య నాయుడు ఉపరాష్ట్రపతి పదవికి ఎంపిక చేశారు. దీంతో రాజ్యాంగబద్ధ పదవిలోకి వెళ్లిపోయారు వెంకయ్య నాయుడు. అప్పటినుంచి రాజకీయాలకు దూరంగా ఉండాల్సి వచ్చింది. కానీ ఒకానొక దశలో ఆయన పేరు రాష్ట్రపతి పదవికి వినిపించింది. ఉపరాష్ట్రపతులు రాష్ట్రపతి పదవులను అలంకరించడం చాలా సందర్భాల్లో చూసాం. అదే మాదిరిగా వెంకయ్య నాయుడుకు అవకాశం వస్తుందని అంతా భావించారు. కానీ కేంద్ర పెద్దలు మాత్రం అనూహ్యంగా ద్రౌపది ముర్ముకు ఆ అవకాశం ఇచ్చారు. గిరిజన మహిళ కావడంతో జాతీయస్థాయిలో కలిసివచ్చే అంశంగా పరిగణించి అప్పట్లో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఉపరాష్ట్రపతి పదవిని అలంకరించిన వెంకయ్యనాయుడు కార్యక్రమంలో రాజకీయాలు చేయలేకపోయారు. తెర వెనుక రాజకీయాల కు మాత్రమే పరిమితం అయ్యారు. అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులు ప్రారంభించిన తర్వాత కూడా వైయస్సార్ కాంగ్రెస్ చాలా రకాలుగా ఇబ్బందులు పెడుతోంది. అమరావతికి వ్యతిరేక ప్రచారం అధికమైంది. ఈ నేపథ్యంలో చట్టబద్ధత అనే అంశం తెరపైకి వచ్చింది. కానీ సాంకేతికంగా ఈ రాష్ట్ర రాజధానికి కూడా చట్టబద్ధత కల్పించలేని విషయాన్ని కేంద్రం స్పష్టం చేసింది. ఈ తరుణంలో చంద్రబాబు నాయుడు సీనియారిటీ కలిగిన వెంకయ్య నాయుడుకు ఈ పని అప్పగించారు. ఏపీలో నెలకొన్న పరిస్థితులు, గత అనుభవాలను వెంకయ్య నాయుడు కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు వివరించారు. ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత అత్యంత ఆవశ్యం అని.. అందుకు మార్గాలను సైతం సూచించారు

# వివాదాల్లో హ్యాట్రిక్ ఎమ్మెల్యే

శ్రీకాకుళం, మార్చి 31,శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నియోజకవర్గానికి గేట్ వే ఆఫ్ ఏపీ అని పేరు. నేతలు ఎవరైనా.. పార్టీ ఏదైనా.. పాదయాత్రలు అంటే టక్కున గుర్తొచ్చే పేరు ఇచ్ఛాపురం. టీడీపీకి తిరుగులేని ఆధిపత్యం ఉన్న నియోజకవర్గం అది. ఇక్కడి నుంచి సైకిల్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ కొట్టారు బెందాళం అశోక్. ప్రస్తుతం ప్రభుత్వ విప్ పదవిలో కూడా ఉన్నారు. 2019లో జగన్ హవాను తట్టుకొని సైతం ఆయన గెలిచారు. కూల్ అండ్ సైలెంట్ రాజకీయాలు చేస్తారని ఆయనకు పేరు. ఎక్కువగా తన నియోజకవర్గానికే పరిమితం అవుతూ.. పాలిటిక్స్ నడిపిస్తూ ఉంటారు. సైలెన్స్‌కు కేరాఫ్‌గా ఉండే బెందాళం అశోక్.. ఒక్కసారి వయలెంట్‌గా మారడం.. ఇప్పుడు ఉమ్మడి సిక్కోలు జిల్లాలో హాట్‌టాపిక్‌గా మారింది.గిరిజనులు, బెంతొరియాల మధ్య సాగుతున్న ఎస్టీ సర్టిఫికెట్ల వివాదంలో ఎంటర్ కావడంతో.. బెందాళం అశోక్ కాంట్రవర్సీకి కేరాఫ్‌గా మారిపోయారు. తన నియోజకవర్గంలో 20వేలకు పైగా బెంతొరియా కులాలకు చెందిన వాళ్లు ఉన్నారని.. వారిని ఎస్టీల్లో చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు అశోక్. ఐతే దీన్ని వ్యతిరేకిస్తున్న గిరిజన సంఘాలు.. ఈ మధ్య అశోక్‌ను కలిశాయ్. ఐతే ఆ సమయంలో గిరిజన సంఘాల నేతలపై అశోక్ నోరు పారేసుకున్నారు. బూతు పురాణం అందుకున్నారు. దీంతో ఆయన తీరుపై గిరిజన సంఘాల నేతలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యేల ప్రవర్తనను వ్యతిరేకిస్తూ పోరాటాలకు సిద్ధం అవుతున్నారని తెలుస్తోంది.బెంతొరియాలను ఎస్టీల్లో చేర్చాలనే వ్యవహారం చుట్టూ శ్రీకాకుళం జిల్లాలో కొన్నేళ్లుగా వివాదం నడుస్తోంది. దీనిపై అనేక ప్రభుత్వాలు కమిటీలు వేశాయని.. అసలు బెంతొరియాలు లేరని అవి తేల్చి చెప్పాయని.. దీంతో అప్పటి కలెక్టర్ గెజిట్ నోటిఫికేషన్ కూడా విడుదల చేశారని గిరిజన సంఘాల నేతలు అంటున్నారు

# సంక్షోభం నుంచి బయటపడేదెలా...

నెల్లూరు మార్చి 31, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఏపీలో రెండు సంక్షోభాలు తప్పేలా లేవు. ఒకటి అమరావతి. రెండోది అన్యమత అపవాదు. ఇటీవల అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ఏపీ అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో తీర్మానించారు. కేంద్ర ప్రభుత్వానికి నివేదించారు. ఈ విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తన వైఖరి చెప్పలేదు. మరోవైపు ఆకివీడులో రఘురామకృష్ణం రాజు పై అన్యమతస్తుల పేరుతో దాడి ప్రయత్నం జరిగింది. శ్రీరామనవమి నాడు శ్రీరాముడి విగ్రహానికి పూలమాలలు వేస్తుండగా కొందరు అడ్డుకున్నారు. ఆ విషయంలో సైతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తన వైఖరి చెప్పలేదు. ఈ రెండు ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సంక్షోభాలుగా ఎదురయ్యే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారుఅమరావతి రాజధాని విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై విమర్శలే కాదు అనేక రకాల అనుమానాలు ఉన్నాయి. అమరావతి విషయంలో ఎటువంటి వ్యతిరేక ప్రచారం జరిగినా దాని వెనుక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉంటుందన్నది బహిరంగ రహస్యం.. ఆది నుంచి అమరావతి విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైఖరి అలానే ఉంది. అమరావతి రాజధానికి ఏకాభిప్రాయం పేరుతో సమర్థించింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు రాజధానుల పేరుతో అమరావతిని నిర్వీర్యం చేసింది. అలాగని మూడు రాజధానుల ను నిర్మించలేకపోయింది. అయితే ఇప్పుడు అధికారం కోల్పోయాక కూడా అమరావతికి తాము వ్యతిరేకం కాదన్న మాట పరోక్షంగా చెప్పుకొచ్చింది. కానీ అదే విషయాన్ని సభకు వచ్చి చెప్పే అవకాశాన్ని కూడా చేజేతులా కోల్పోయింది.తాజాగా ఆకివీడు వ్యవహారం పొలిటికల్ సర్కిల్లో హాట్ రేపుతోంది. ఒక రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న రఘురామకృష్ణం రాజు శ్రీరామనవమి నాడు శ్రీరాముడి విగ్రహానికి పూలమాలలు వేసేందుకు ప్రయత్నించగా కొంతమంది అడ్డుకున్నారు. దీనిపై ఇంతవరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్పందించలేదు. అదే ముస్లిం, క్రిస్టియన్ విషయంలో వేగంగా స్పందించే ఆ పార్టీ? హిందూ మతానికి సంబంధించిన విషయాలపై పెద్దగా స్పందించడం లేదనే విమర్శ మూటగట్టుకుంది. ఇంతవరకు ఈ ఘటనపై స్పందించకపోవడం రాజకీయంగా విమర్శలకు దారితీస్తోంది. ముమ్ముందు ఈ పరిణామం కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సంక్షోభంగా మిగలనుంది.

# సంపాదకీయం

## కంగారు పెట్టించిన కగార్

ఆపరేషన్ కగార్... మావోయిస్టులను కంగారు పెట్టేసింది. ఉడుకు రక్తంతో చావంటే తెలియని భయం... వయసు మీరిన తర్వాత వారి వెన్నులో వణుకు పుట్టించింది. మావోయిజంపై ఉక్కుపాదం మోపుతామని కేంద్ర ప్రభుత్వం హెచ్చరికలతో భయపెట్టింది. ఆ హెచ్చరికలను మావోయిస్టులు లైట్ తీసుకోవడంతో యాక్షన్ ప్లాన్ అమల్లోకి తెచ్చింది. ఇప్పటి వరకు ప్రభుత్వాన్ని భయపెట్టిన మావోలు.. ఇపుడు వాళ్లనే ప్రభుత్వం భయపడే స్థితికి తీసుకొచ్చింది. ఇంతకీ మన దేశంలో మావోల శకం ముగిసినట్టేనా.. వారికి నూకలు చెల్లినట్టేనా..కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో ఆపరేషన్ కగార్ చేపట్టిన భద్రతా బలగాలు అడవులను జల్లెడపట్టింది. కనిపించిన మావోలను కనిపించనట్టుగా మట్టుబెట్టింది. ఆపరేషన్ కగార్... సత్ఫలితాలనిచ్చింది. మావోయిస్టు ఉద్యమంలో తలపండిన ఉద్దండులు సైతం స్వచ్ఛందలొంగుబాటుకు దారితీసింది. దీంతో ఆ ఉద్యమం కనుమరుగైపోయింది. మావోయిస్టు ఉద్యమం రక్తాక్షరాలతో చరిత్రగా నిలిచిపోయింది. ఒకటే లక్ష్యం... భారత దేశంలో మావోయిస్టు ఉద్యమాన్ని కనుమరుగు చేయాలి. ఉద్యమంలో ఉన్నవారిని జనజీవన స్రవంతిలోకి తీసుకొచ్చి కొత్త జీవితాన్ని అందించాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. దీంతో తుపాకి వీడండి.. అడవుల్లో అజ్ఞాతం లోంచి జనజీవన స్రవంతిలో కలవండి అనే పిలుపుతో వెనుకాడిన మావోయిస్టులు.ఎన్ కౌంటర్ల తర్వాత స్వచ్ఛంద నిర్ణయంతో మనసు మార్చుకున్నారు. దీంతో మంచి నిర్ణయం తీసుకుని ప్రజాజీవితంలో గడిపేందుకు సమ్మతించారు.మావోయిస్టు ఉద్యమం ఒక చరిత్ర సృష్టించింది. ఇది నిజం. ప్రజా పాలనలో ప్రజా ఉద్యమంగా పురుడుపోసుకున్న మావోయిస్టుల పోరాటం ముగిసింది. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అడవుల్లో అన్నలు... పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఓ రకంగా చెప్పాలంటే కేంద్రం వాళ్లను మోకాళ్లపై నిలబెట్టిందనే చెప్పాలి. ఈ క్రెడిట్ అంతా కేంద్ర హోం మంత్రి అమిత్ షాకే దక్కుతుంది. భద్రతా బలగాలకు ఇచ్చిన స్వేచ్ఛతో పాటు పెరిగిన టెక్నాలజీని ఉపయోగించుకొని మావోయిస్టులను అష్ట దిగ్బంధనం చేశారు. మావోయిస్టు ఉద్యమంలో సుధీర్ఘకాలం పనిచేసిన అగ్రనేతలు దేవ్‌జీ, రాజిరెడ్డి, దామోదర్ , గంగన్న లొంగుబాటుతో మావోయిస్టు ఉద్యమం ముగిసిందనే చెప్పాలి. మావోయిస్టు పార్టీ చరిత్రలోనే ఇది అత్యంత కీలక లొంగుబాటుగా చెప్పవచ్చు.. మునుపెన్నడూ లేని రీతిలో ఒకేసారి నలుగురు అగ్రనేతలు జనజీవన స్రవంతిలో కలిశారు. పార్టీ అత్యున్నత నిర్ణాయక కమిటీ అయిన పొలిట్‌బ్యూరో సభ్యుడు తిప్పిరి తిరుపతి ఎలియాస్ దేవ్‌జీ ఎలియాస్ కుమ్మదాదా , కేంద్ర కమిటీ సభ్యుడు మల్లా రాజిరెడ్డి ఎలియాస్ సంగ్రామ్ , తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి బడే చొక్కారావు ఎలియాస్ దామోదర్ , రాష్ట్ర కమిటీ సభ్యుడు నూనె నర్సింహారెడ్డి ఎలియాస్ గంగన్న డీజీపీ శివధర్‌రెడ్డి సమక్షంలో లొంగిపోయారు. దేవ్‌జీ, సంగ్రామ్‌లకు రూ.25 లక్షల చొప్పున.. మిగిలిన ఇద్దరికీ రూ.20 లక్షల చొప్పున పునరావాసం చెక్కుల్ని అందించారు. రెండు నెలలుగా దేశవ్యాప్తంగా మావోయిస్టులు స్వచ్ఛందంగా లొంగిపోయారు. మావోయిస్టులు ప్రభావం ఉన్న మహారాష్ట్ర, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో విప్లవాత్మ మార్పులు చోటుచేసుకున్నాయి. మావోయిస్టుల అగ్రనేతలు ఒక్కొక్కరుగా... తమ అనుచరగణంతో పోలీసు ఉన్నతాధికారుల ఎదుట లొంగిపోయారు.నక్సలైట్ల ఘాతుకానికి బలైన వారిలో అత్యధికులు పోలీసులు కాగా? పోలీసులకు సమాచారం అందించారని ఇన్ ఫార్మర్ల పేరుతో అమాయకులను దారుణంగా కాల్చిచంపేశారు మావోలు. ఈ దారుణాలతో ప్రభుత్వాలనే కాదు.. అడవీ ప్రాంత ప్రజానీకాన్ని మావోలు భయపెట్టారు. గ్రామాల్లో ఉన్నవారు భయపడుతూ.. నక్సలైట్లకు ఆశ్రయిం కల్పించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అన్ని సౌకర్యాలను సమకూర్చాలి. సమీప బ్యాంకులను దోపిడీ చేయడం, పారిశ్రామిక వేత్తలను, పెద్ద పెద్ద భూ స్వాములను, కాంట్రాక్టర్లను, రాజకీయ నాయకులను బెదిరించి ఆర్థిక వనరులు సమకూర్చుకునేవారు. మాటవినకుండా.. చందాలు ఇవ్వని వారిని ప్రాణాలు తీసే విషయంలో వెనుకాడేవారు కాదు. మావోయిస్టుల మాట వింటేనే జీవితం.. వ్యతిరేకిస్తే మరణమే శాసనంగా అమలుచేశారు. వరుసగా జరిగిన పరిణామాలతో మావోయిస్ట్ అగ్ర నాయకురాలు పోతుల కల్పన అలియాస్ సుజాతక్క... పొలిట్ బ్యూరో సభ్యులు మల్లోజుల వేణుగోపాల్... కేంద్ర కమిటీ సభ్యులు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న... అగ్ర నాయకులంతా వరుసగా సుమారు 210 మంది మావోయిస్టులు పోలీసులకు ఆయుధాలు అప్పగించి లొంగిపోయారు. మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్ తెలంగాణకు చెందినవారే. పెద్దపల్లి జిల్లాకు చెందిన ఈయన మావోయిస్ట్ ఉద్యమంలో ప్రవేశించి అంచెలంచెలుగా అగ్ర స్థానానికి చేరుకున్నారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల పిలుపుతో తుపాకీని పక్కనపెట్టి... అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలో కలిసిపోయారు. ప్రజా సమస్యల పరిష్కారంకోసం... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను గడగడలాడించిన మావోయిస్ట ఉద్యమం కనుమరుగైపోయింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆంక్షలు... అడవుల్లో గాలింపు చర్యలు... ఆపరేషన్ కగార్ అద్భుత ఫలితాలను ఇచ్చిందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అభిప్రాయం వ్యక్తంచేశారు. ఇకనుంచి అడవుల్లో తుపాకుల అలజడి వినపడదు. ఎదురు కాల్పులు జరగవు. కేంద్ర రాష్ట్రప్రభుత్వాలకు హెచ్చరికలుండవు.

# వంట గ్యాస్ కొరత లేదు.. ఆందోళన అనవసరం ప్రతి గ్యాస్ ఏజెన్సీకి ప్రత్యేక అధికారిని నియమించాం



### డిమాండ్, సరఫరాపై నిరంతర పటిష్ట పర్యవేక్షణ వాణిజ్య గ్యాస్ సిలిండర్ల సరఫరా కూడా జరుగుతోంది

### ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ



కందనవోలు ఎన్టీఆర్ జిల్లాలో వంట గ్యాస్ కొరత లేదని.. ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి గ్యాస్ ఏజెన్సీకి ఒక ప్రత్యేక అధికారిని నియమించినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తెలిపారు.జేసీ ఇలక్కియ మంగళవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లాలో గ్యాస్ సరఫరా స్థితిగతులపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మూడు చమురు సంస్థలకు సంబంధించి 8,63,778 ఎల్‌పీజీ కనెక్షన్లు ఉన్నాయని.. అదేవిధంగా 18 హెచ్‌పీసీఎల్, 12 బీపీసీఎల్, 26 ఐవోసీఎల్ కు సంబంధించి మొత్తం 56 గ్యాస్ ఏజెన్సీలు ఉన్నట్లు తెలిపారు. ఈ నెల 30న 15,186 బుకింగ్స్ జరగ్గా.. ఆ రోజు 19,440 సిలిండర్ల డెలివరీ జరిగిందని వివరించారు. గ్యాస్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. డిమాండ్, సరఫరా పరిస్థితులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని తెలిపారు. ఎక్కడైనా పెండింగ్ ఎక్కువగా ఉంటే అక్కడ పరిస్థితిని చక్కదిద్దేందుకు సప్లయ్ మేనేజర్ల ద్వారా తగిన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. అదేవిధంగా గృహ అవసరాలకే కాకుండా వాణిజ్య గ్యాస్ సిలిండర్ల సరఫరా కూడా సోమవారం నుంచి సజావుగా కొనసాగుతోందని స్పష్టం చేశారు. ప్రజలు కూడా అవసరముంటేనే గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ఎవరూ ఏజెన్సీకి వెళ్లనవసరం లేదని.. డెలివరీ సిబ్బంది ఓటీపీ ఆధారంగా గ్యాస్ సిలిండర్‌ను ఇంటివద్దే అందిస్తారని జేసీ పేర్కొన్నారు.90 శాతం ఓటీపీ ద్వారానే:బ్లాక్ మార్కెట్ కు చెక్ పెట్టేందుకు వీలుగా జిల్లాలో దాదాపు 90 శాతం ఓటీపీ ఆధారంగానే సిలిండర్ల డెలివరీ జరుగుతోందని.. ఈ విషయంలో వెనుకబడ్డ కంచికచర్లలోని భాస్కర్ గ్యాస్ ఏజెన్సీకి షోకాజు నోటీసులు ఇచ్చినట్లు వివరించారు. ఎవరైనా బ్లాక్ మార్కెట్ కార్యకలాపాలకు పాల్పడినా, కృత్రిమ కొరత సృష్టించినా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కలెక్టర్ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ కేంద్రం (91549 70454) అందుబాటులో ఉందని.. ఫిర్యాదులు, విజ్ఞప్తులను ఈ నంబరుకు కాల్ చేసి తెలియజేయవచ్చని సూచించారు. ప్రస్తుతం ఎల్‌పీజీ వంట గ్యాస్ సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేవని, అయితే భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముందుజాగ్రత్తగా ప్రజలు పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్‌జీ) వినియోగం వైపు మళ్లాలని కోరారు. తక్కువ ఖర్చుతో అధిక భద్రతతో నిరంతర గ్యాస్ సరఫరాకు పీఎన్‌జీ కనెక్షన్లు వీలుకల్పిస్తాయన్నారు. ప్రస్తుతం జిల్లాలో 10 వేలు మాత్రమే పీఎన్‌జీ కనెక్షన్లు ఉన్నాయని జాయింట్ కలెక్టర్ ఇలక్కియ వివరించారు. సమావేశంలో డీఎస్‌వో పల్నాటి వాణి, ఏఎస్‌వో వి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలు వద్దు బ్రో...

కందనవోలు గుంటూరు మాదక ద్రవ్యాల జోలికి వెళ్ళవద్దని యువతను జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మత్తు మాదక ద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యా సంస్థలలో మాదక ద్రవ్యాలు ప్రవేశించకుండా



గట్టి నిఘా పెట్టాలని తెలిపారు. యువత మత్తులో పడితే జీవితం చిత్తు అవుతుందని, కుటుంబాలు ఆర్థికంగా నష్ట పోతాయని, ఆరోగ్యం దెబ్బతింటుందని అన్నారు. తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. యువత ఉన్నత విద్యా ఉద్యోగ అవకాశాలు దిశగా యోచించే విధంగా సమష్టిగా కృషి చేయాలని కోరారు. యువత సమాజానికి గొప్ప సంపద అని, యువతను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. మత్తు మాదక ద్రవ్యాలు రవాణా, సరఫరా, ఉత్పాదకత, క్రయ విక్రయాలు పై గట్టి నిఘా పెట్టాలని అన్నారు. అదనపు పోలీస్ సూపరింటెండెంట్ జి.వి.రమణ మూర్తి మాట్లాడుతూ మత్తు మాదక ద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. మత్తు మాదక ద్రవ్యాల రవాణా, సరఫరా చేస్తున్న వారిపై కేసులు నమోదు చేశామని, హాట్ స్పాట్ లు, ఉపయోగంలో లేని భవనాలు గుర్తించామని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ప్రాంగణానికి బ్యాంకు ఆఫ్ ఇండియా వితరణ





కందనవోలు గుంటూరుమహిళా ప్రాంగణానికి బ్యాంకు ఆఫ్ ఇండియా (బి.ఓ.ఐ) మహిళ ఉద్యోగులు రూ.94 వేల విలువ చేసే సామాగ్రిని వితరణగా అందజేశారు. మహిళా దినోత్సవం సందర్భంగా విజయవాడ జోన్‌లోని బి.ఓ.ఐ మహిళా ఉద్యోగులు సామాజిక సేవల కోసం సమకూర్చిన నిధులతో, గుంటూరులోని మహిళా ప్రాంగణంలో సి.ఎస్.ఆర్ కార్యక్రమం క్రింద అందించారు. మహిళా ప్రాంగణం మహిళలకు ఆశ్రయం కల్పించే స్థలంగా పనిచేస్తోంది. ప్రాంగణంలో ఉచితంగా కంప్యూటర్ విద్య, బ్యూటీషియన్ కోర్సులు, కుట్టు శిక్షణ వంటి కార్యక్రమాలను అందించి, మంచి భవిష్యత్తు కోసం నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునేలా సహాయపడుతోంది.బ్యాంకు ఆఫ్ ఇండియా మహిళ ఉద్యోగులు నివాసితులకు కుర్చీలు, మంచాలు, పడకలు, వాటర్ ప్యూరిఫైయర్లు వంటి అవసరమైన సామగ్రిని కొనుగోలు చేశారు. ఈ మేరకు మంగళవారం మహిళా ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె.సుప్రజ ముఖ్య అతిథిగా హాజరై సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సి.ఎస్.ఆర్ కార్యక్రమం చేపట్టడం శుభ సూచకం అన్నారు. వ్యక్తులు, సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఆఫ్ ఇండియా జోనల్ మేనేజర్ ఎం.వి.వి.బంగారు రాజు, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి ప్రసూన, తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 1వ తేదీ నుండి సమాచార హక్కు చట్టం కింద ఆన్లైన్లో సేవలు అందించుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవిన్యూ అధికారి చంద్రశేఖర రావు అధికారులకు సూచించారు.

కందనవోలు మచిలీపట్నంమంగళవారం ఉదయం డిఆర్ఓ నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టం పై డి.డి.ఓ.లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 కింద ఇప్పటిదాకా భౌతికంగా దరఖాస్తులు చేసుకోవడంతో పాటు అర్జీదారులకు భౌతికంగానే సమాచారం అందించడం జరుగుతుందన్నారు. ఇక ఏప్రిల్ 1 వ తేదీ నుండి ఆర్టిఐ చట్టంకు సంబంధించి వివరాలను అర్జీదారులు కోరడం గానీ, వారికి తెలియజేయడం గాని అన్ని ఆన్లైన్లోనే అరే పోర్టల్‌ద్వారా చేయాల్సి ఉంటుందన్నారు. జిల్లాలోని ప్రతి ప్రభుత్వ శాఖ అధిపతి కార్యాలయంలో ప్రధానంగా సిబ్బంది జీతభత్యాలు డ్రా చేస్తున్న డి డి ఓ (డ్రాయింగ్ డిస్బర్స్మెంట్ ఆఫీసర్) నోడల్ అధికారిగా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. ఆ డి డి ఓ ముందు మొదటి అప్పిలేట్ అథారిటీ (ఎఫ్ ఏ ఏ) లాగిన్ ను, తర్వాత ప్రజా సమాచార అధికారి (పి ఐ ఓ) లాగిన్ ను సిద్ధం చేయాలన్నారు.ప్రతి డి డి ఓ కు ఒక యూజర్ నేమ్ ఇవ్వడం జరిగిందన్నారు ఎవరైనా ఆన్లైన్లో ఆర్టీఐ చట్టం కింద దరఖాస్తు చేసుకుంటే డి??డిఓ లాగిన్ లోకి వస్తుందన్నారు. డి డి ఓ ఆ దరఖాస్తును పిఐఓ కు పంపవలసి ఉంటుందన్నారు. ఆ ప్రజా సమాచార అధికారి సమాచారం సిద్ధం చేసి సంబంధిత దరఖాస్తుదారుని లాగిన్ కు ఆన్లైన్లోనే పంపవలసి ఉంటుందన్నారు. ఇదే విధంగా క్షేత్రస్థాయిలో ప్రతి ప్రభుత్వ శాఖలోని అధికారులకు శిక్షణ ఇవ్వాలన్నారు.అర్జీదారులు ఇకపై కార్యాలయానికి రాకుండానే ఆర్టిఐ పోర్టల్లో సొంత లాగిన్ సిద్ధం చేసుకుని తద్వారా సమాచార హక్కు చట్టం కింద వివరాలు కోరవచ్చన్నారు. . సమాచారం అందించుటకు కావలసిన పైకాన్ని కూడా ఆన్లైన్లోనే డి డి ఓ కు చెల్లించవచ్చన్నారు.సమాచార హక్కు చట్టం కింద కోరిన వివరాలను నిర్ణీత గడువు 30 రోజుల్లోగా అర్జీదారునికి అందజేయాలన్నారు. అర్జీ వారి శాఖకు సంబంధించినది కానప్పుడు 6(3) కింద సంబంధిత శాఖకు పంపాల్సి ఉంటుందన్నారు. ఇకపై అన్ని ఆన్లైన్లోనే ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నందున ప్రతి విషయము తేదీ, సమయంతో సహా రికార్డు అవుతున్న దృష్ట్యా అందరూ చాలా జాగ్రత్తగా సకాలంలో సమాధానాలు పంపేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.సహాయ డి ఐ ఓ సెల్వినా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమాచార హక్కు చట్టం లాగిన్ ఎలా కావాలి, ఎఫ్ఏఏ, పిఐఓ లాగిన్లు ఎలా సిద్ధం చేయాలి అనే విషయాలను వివరించారు. ఈ శిక్షణ తరగతుల్లో గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి వెంకటరావు, వయోవృద్ధులు దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడి కామరాజు, బీసీ సంక్షేమ సాధికారత అధికారి రమేష్, మత్స్యశాఖ జేడీ అయ్యా నాగరాజా, బీసీ కార్పొరేషన్ ఈడీ రాజేంద్ర బాబు, డిఎస్ఓ మోహన్ బాబు, మార్కెటింగ్ ఏడి నిత్యానందం తదితర అధికారులు పాల్గొన్నారు.




# మెగా వస్త్ర పార్కు కోసం భూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

కందనవోలు నరసరావు పేటమాచర్ల నియోజకవర్గంలో 1000 ఎకరాలలో మెగా వస్త్ర పార్క్ అభివృద్ధి కోసం అవసరమైన భూముల పరిశీలనలో జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా పాల్గొన్నారు. తొలుత మాచర్ల మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఇప్పటికే ఏపీఐసీసీ అధీనంలో ఉన్న 477.88 ఎకరాల భూమిని పరిశీలించారు. మిగిలిన 522.12 ఎకరాలకు భూ సేకరణ విషయమై వెల్దుర్తి మండలంలోని మండాది మంది భూమి పరిశీలించారు. మెగా వస్త్ర పార్కు నిర్మాణంపై ప్రాథమిక నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మురళీ కృష్ణ, పరిశ్రమల శాఖ అధికారులు, మాచర్ల తహశీల్దార్ కిరణ్ కుమార్, వెల్దుర్తి తహశీల్దార్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో జీఎస్టీ వసూళ్లు సక్రమంగా జరగాలి - జిల్లా కలెక్టర్

కందనవోలు మచిలీపట్నంజిల్లాలో వస్తు సేవల పన్నులు (జీఎస్టీ) సక్రమంగా వసూలు అయ్యే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం ఆయన కలెక్టరేట్లోని తన చాంబర్లో వాణిజ్య పన్నుల వసూళ్లపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లాలో వసూలు అవుతున్న



జీఎస్టీ పన్నుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జీఎస్టీ ఎగవేతకు అడ్డుకట్ట వేయాలని, ఈ విషయంలో అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. రిజిస్ట్రేషన్ శాఖ పరిధిలో జరిగే ఆస్తులు, భూముల క్రయవిక్రయాలకు సంబంధించిన వివరాలను వాణిజ్య పన్నుల శాఖ అధికారులకు అందజేస్తున్నారా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. పన్నుల వసూళ్లు పూర్తిస్థాయిలో జరిగేలా చర్యలు తీసుకోవాలని, జీఎస్టీ ఆదాయాన్ని పెంచడానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. సమావేశంలో వాణిజ్య పన్నుల శాఖ సంయుక్త కమిషనర్ జి కల్పన, డిప్యూటీ కమిషనర్ సోనియా తార, సహాయ కమిషనర్లు సౌమ్య, జగదీష్, రాజకుమార్, జెడ్పి డిప్యూటీ సిఈఓ డాక్టర్ ఆనంద్ కుమార్, జిల్లా రిజిస్ట్రార్ గోపాలకృష్ణ, గనులు భూగర్భ వనరులు శాఖ ఏడి కొండారెడ్డి, మచిలీపట్నం నగర కమిషనర్ బాపిరాజు, ఆడిట్ అధికారులు తదితర అధికారులు పాల్గొన్నారు.

కందనవోలు

బుధవారం 01-04-2026

# పెద్దలనాటి 'చద్దన్నం'.. సమ్మర్ లో ఇలా టేస్టీగా..



ఇటీవల గ్యాస్ సంక్షోభం తలెత్తిన నేపథ్యంలో చాలామంది టిఫిన్స్ చేసుకోవడం బాగా తగ్గించేశారు. మరికొంతమంది వేసవి కారణంగా నూనె వంటకాలకు దూరంగా ఉ ంటున్నారు. ఇంకొంతమంది ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకునేందుకు ఇష్ట పడుతున్నారు. అయితే పాతకాలంలో పెద్దలు తిన్న ఆరోగ్యమైన చద్దన్నం.. ఇప్పుడు ట్రెండ్ అవుతోంది. ప్రస్తుతం మారుతున్న జీవనశైలి కారణంగా పాతకాలం నాటి వంటలను తినేందుకు ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారు. ఇప్పుడు అనేక ప్రాంతాల్లో చద్దన్నం స్టాల్స్ పెట్టి మరి ఈ వంటకాన్ని అమ్మేస్తున్నారు. అయితే మరి ఈ టేస్టీ, ఆరోగ్యకరమైన చద్దన్నాన్ని ఎలా తయారు చేసుకోవాలి..? కావాల్సిన పదార్థాలు ఏంటి..? చద్దన్నం తయారీకి కావాల్సిన పదార్థాలు చూస్తే.. అన్నం తగినంత, వేడినీళు ్ల, పాలు, మజ్జిగ, ఉల్లిపాయలు ఒకటి, పచ్చి మిర్చి తగినన్ని, ఉ ప్పు రుచికి సరిపడా తీసుకోవాలి. ఇక చద్దన్నం తయారీ విధానం చూస్తే.. ఇప్పుడు ఓ గిన్నెలో మెత్తగా ఉడికించిన అన్నం తీసుకోవాలి. అందులో వేడినీళ్లు పోయాలి. ఇప్పుడు మిక్సింగ్ చేసుకోవాలి. ఈ మిశ్రమంలో బాగా మరిగించిన




పాలను పోసి కలుపుకోవాలి. ఇప్పుడు అన్నం మిశ్రమం వేడి తగ్గిన తర్వాత అందులో మజ్జిగ లేదా పెరుగును లూజ్ గా చేసి అందులో పోసి మిక్సింగ్ చేసుకోవాలి. ం ఇప్పుడు ఆ మిశ్రమంలో ఉల్లిపాయను ముక్కలుగా కట్ చేసి ఆ మిశ్రమంలో కలిపేసుకోవాలి. దాంతోపాటు పచ్చిమిర్చి కట్ చేసి కలుపుకోవాలి. ఇప్పుడు ఆ మిశ్రమంపై మూత పెట్టి రాత్రంతా అలా పక్కనపెట్టుకోవాలి. మట్టిపాత్ర అయితే మరింత ఆరోగ్య ప్రయోజకరం అని నిపుణులు చెబుతున్నారు. ఇప్పుడు అందులో రుచికి సరిపడా ఉప్పు వేసి బాగా కలిపి ప్లేట్ లోకి తీసుకుంటే చాలు.. ఎంతో టేస్టీ ప్రో బయోటిక్ చద్దన్నం రెడీ అయినట్టే..

# మనం రోజూ తినే ఈ ఆహారాలలో ఆల్కాహాల్ ఉంటుంది.. మీకు తెలుసా!



సహజంగా మనమంతా ఆల్కాహాల్ అంటే మద్యం అని భావిస్తాం. కానీ మనం ప్రతిరోజు తినే కొన్ని ఆహారాలలో చాలా స్వల్ప మోతాదులో సహజంగా ఆల్కహాల్ ఉంటుంది. ఇది హానికరం కానప్పటికీ, ఇది పూర్తిగా సహజ ప్రక్రియ వల్ల ఏర్పడుతుంది. కనుక మనకు తెలీకుండానే మనం దీనిని తీసుకుంటాం. మనకు తెలియకుండానే మనం తినే ఆహారాలలో ఆల్కహాల్ ఉండే ఆహారాల గురించి తెలుసుకుందాం. పండ్లు అత్యధికంగా పండిన పండ్లలో సహజ ఫర్మెంటేషన్ వల్ల కొద్దిగా ఆల్కహాల్ ఉంటుంది. అటువంటి పండ్లలో ఆపిల్, అరటిపండు, ద్రాక్ష పండ్లు ముఖ్యమైనవి. వీటిలో కొద్దిగా ఆల్కహాల్ ఏర్పడుతుంది. మరిన్ని కనుగొనండి వీడియో వార్తల కవరేజ్ గిజ్‌బాట్ ఎలక్ట్రానిక్స్ రాజూనీతీబిబ ట్రావెల్ గైడ్స్ తెలంగాణ ట్రిప్స్ పెరుగు మరియు ఫర్మెంటేషన్ చేసిన ఆహారాలు పెరుగులో కొద్దిగా ఆల్కహాల్ ఏర్పడుతుంది. పాలను వేడి చేసే తోడు పెట్టి పెరుగుగా మార్చే క్రమంలో అందులో ఈస్ట్ ఏర్పడడం వల్ల అందులో ఆల్కహాల్ వస్తుంది. అంతేకాదు ఇడ్లీ, దోశ తదితర పిండిని కూడా ఫర్మెంట్ చేయడం వల్ల అందులో స్వల్ప ఎథనాల్ తయారవుతుంది. బ్రెడ్, బ్రెడ్ తో తయారు చేసే పదార్థాలు బ్రెడ్ ను ఈస్ట్ ను ఉపయోగించి తయారు చేస్తారు కాబట్టి, తయారీ సమయంలో కొద్దిగా ఆల్కహాల్ ఏర్పడుతుంది. కానీ దీనిని కాల్చే సమయంలో చాలా భాగం ఆవిరి అయిపోతుంది. బ్రెడ్ తో తయారు చేసే బర్గర్, పిజ్జాలు, డోనట్స్ లలో కూడా ఆల్కాహాల్ తయారవుతుంది. ఫ్రూట్ జ్యూస్, సాఫ్ట్ డ్రింక్ బేవరేజెస్ ఫ్రూట్ జ్యూస్ లలో కూడా కొద్దిగా ఆల్కహాల్ ప్రొడ్యూస్ అవుతుంది. ఇక ఫ్రూట్ జ్యూసులు మరింత ఫర్మెంటైన్ అయితే అందులో కూడా ఆల్కహాల్ ప్రొడ్యూస్ అవుతుంది. అంతేకాదు సాఫ్ట్ డ్రింక్ బెవరేజెస్ లో, ప్యాకేజ్డ్ జ్యూస్ లలో కూడా కొద్దిగా ఆల్కహాల్ ఉంటుంది. ఆహారంలో ఉండే ఆల్కహాల్ హానికరం కాదు అయితే మనం తీసుకునే ఆహారంలో ఉండే ఈ ఆల్కహాల్ మనకు ఏమాత్రం హానికరం కాదు. చాలా స్వల్ప మోతాదులో ఈ ఆల్కహాల్ ఉంటుంది. ఇది బయట తీసుకునే ఆల్కహాల్ మాదిరిగా మన శరీరం పైన ప్రభావాన్ని చూపించదు. కాకపోతే మనం నిత్యం తీసుకునే ఆహారంలో కూడా పులియబెట్టి, ఈస్ట్ ప్రొడ్యూస్ చేసే ఏ పదార్థంలో నైనా కొద్దిగా ఆల్కహాల్ తయారవుతుంది.

# మునక్కాయ శనగపప్పు కూర ఇలా చేస్తే అద్భుతః!



మనం తినే ఆహారంలో అన్ని రకాల పోషకాలు ఉండేలా చూసుకోవాల్సిన అవసరం ఉంది. ఇక సీజన్ కు తగ్గట్టుగా వచ్చే కూరగాయలను, ఆకుకూరలను తినడం కూడా మనకు ఎంతో ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తుంది. ప్రస్తుతం మనం ఎండాకాలంలో ఎక్కువగా వచ్చే మునక్కాయ లను రకరకాలుగా వండే విధానాల గురించి తెలుసుకుందాం. మునక్కాయ శనగపప్పు కూర ఏ విధంగా వండుకోవాలి అనేది ఇప్పుడు చూద్దాం. పదార్థాలు: మునక్కాయ ముక్కలు ? మూడు కాయల ముక్కలు శనగపప్పు ? 1 కప్పు ఉల్లిపాయ ? 1 (తరిగినది) టమాట ? 1 (తరిగినది) పచ్చిమిర్చి ? 4 ఖీవఇనీఎవనిటవట ఈనీతీ జనీబీ "అందరికీ బాగా నచ్చే "కొబ్బరి లౌజు" ఇంట్లోనే ఎలా చేసుకోవాలంటే..? " అల్లం వెల్లుల్లి పేస్ట్ ? 1 టీస్పూన్ పసుపు ?్ట టీస్పూన్ కారం ? 1 టీస్పూన్ జనీబీ ఓజీఎ ంశ్రీబనీ ఒతినివ "బీరకాయ పెరుగు పచ్చడి.. ఇలా చేస్తే రుచి, ఆరోగ్యం కూడా!" ఉప్పు ? తగినంత నూనె ? 2 టేబుల్ స్పూన్లు ఆవాలు, జీలకర్ర ? తగినంత కరివేపాకు ? కొన్ని కొత్తిమీర ? అలంకరణకు మరిన్ని కనుగొనండి తయారీ విధానం: ముందుగా శనగపప్పును 30 నిమిషాల పాటు నానబెట్టి పక్కన పెట్టుకోవాలి. ఆ తర్వాత స్టవ్ వెలిగించి, స్టవ్ పైన పాన్ పెట్టి అందులో రెండు స్పూన్ల నూనె వేసి, పోపు గింజలు వేసి, కొద్దిగా కరివేపాకు కూడా వేసి వేగిన తర్వాత ఉల్లిపాయలు, పచ్చిమిరపకాయలు, టమాటా ముక్కలు వేసి కలిపి మగ్గనివ్వాలి. ఆ తర్వాత అందులో అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చివాసన పోయేదాకా ఉడికించుకోవాలి. , శనగపప్పు కూర ఇలా తర్వాత అందులో మునక్కాయ ముక్కలు శనగపప్పు వేసి బాగా కలిపి కొద్దిగా నీళు ్ల పోసి ఉడకనివ్వాలి. మునక్కాయ ముక్కలు మరియు శనగపప్పు బాగా ఉ డికాయని నిర్ధారించుకున్న తర్వాత, అందులో ఉప్పు, కారం వేసి కలిపి మళ్లీ కొద్దిసేపు ఉడికించుకోవాలి. తర్వాత దానిలో కొత్తిమీర వేసి కలిపి వేడివేడిగా అందరికీ సర్వ్ చేయాలి. అంతే రుచికరమైన శనగపప్పు మునక్కాయ కూర రెడీ అయినట్టే. ఈ కూర అన్నంలో గాని, చపాతీలో గాని తింటే చాలా బాగుంటుంది.

# మళ్లీ మళ్లీ తినాలనిపించే "పీతల బిర్యానీ" ఎలా చేయాలంటే..?

మాంసాహార ప్రియులకు చికెన్, మటన్‌తో పాటు సీఫుడ్‌లో పీతలు ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాయి. పీతలు వండటం కొంచెం కష్టంగా అనిపించినా, వాటి రుచి మాత్రం అద్భుతంగా ఉంటుంది. ముఖ్యంగా బిర్యానీ ప్రియులకు పీతల బిర్యానీ ఒక కొత్త అనుభూతి లాంటిది. ఒకసారి రుచి చూస్తే మళ్లీ మళ్లీ తినాలని అనిపించే ఈ వంటకం ఇప్పుడు ఇంట్లోనే సులభంగా చేసుకోవచ్చు.పీతల మాంసం తీయగా, సాఫ్ట్‌గా ఉండటం వల్ల బిర్యానీలో ప్రత్యేకమైన ఫ్లేవర్ వస్తుంది. ఇతర సీఫుడ్‌లతో పోలిస్తే పీతలు కాస్త కష్టమైనా, వాటితో చేసే బిర్యానీ మాత్రం రిచ్ టేస్ట్ ఇస్తుంది. పీతల సీజన్‌లో ఈ వంటకం మరింత రుచిగా ఉంటుంది. ఇక పీతల బిర్యానీ తయారీ కాస్త శ్రమ పడాల్సిన వంటకం అయినా.. చివరికి వచ్చే రుచి మాత్రం అద్భుతం. ఇంట్లోనే హోటల్ స్టైల్ బిర్యానీ చేయాలనుకుంటే తప్పకుండా ఈ రెసిపీ ట్రై చేయండి..కావలసిన పదార్థాలు..బాస్మతి బియ్యం – 2 గ్లాసులుపీతలు – 8–10 (శుభ్రం చేసినవి)నూనె/నెయ్యి – 4 టేబుల్ స్పూన్లుఉల్లిపాయలు – 2 (సన్నగా తరిగినవి)టమాటాలు – 2 పచ్చిమిర్చి – 3–4 అల్లం వెల్లుల్లి పేస్ట్ – 1 టేబుల్ స్పూన్ కారం, పసుపు, బిర్యానీ మసాలా – తగినంత పెరుగు –్వా కప్పు పుదీనా, కొత్తిమీర – కొద్దిగా గరం మసాలా (లవంగాలు, యాలకులు, దాల్చిన చెక్క)నిమ్మరసం – 1 టేబుల్ స్పూన్ ఉప్పు – రుచికి సరిపడాతయారీ విధానం..బాస్మతి బియ్యాన్ని కడిగి 30 నిమిషాలు నానబెట్టాలి. తర్వాత



70% ఉడికేలా ఉడికించి పక్కన పెట్టాలి.పీతలను బాగా కడిగి, బొక్కలు తీసి ముక్కలుగా కట్ చేయాలి. కొంచెం ఉప్పు, పసుపు వేసి మెరినేట్ చేస్తే వాసన తగ్గుతుంది.పాన్‌లో నూనె వేసి గరం మసాలా వేయించి, ఉల్లిపాయలు గోల్డెన్ బ్రౌన్ అయ్యే వరకు వేయించాలి. తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్, పచ్చిమిర్చి, టమాటా వేసి బాగా కలపాలి.ఇప్పుడు పీతల ముక్కలు వేసి కారం, పసుపు, ఉప్పు, బిర్యానీ మసాలా వేసి బాగా కలపాలి. పెరుగు వేసి 10–15 నిమిషాలు ఉడికించాలి.పీతల కూరపై బియ్యాన్ని లేయర్లుగా వేసి, పుదీనా, కొత్తిమీర, నెయ్యి, నిమ్మరసం చల్లి మూత పెట్టి సిమ్‌లో 15 నిమిషాలు దమ్ చేయాలి.పీతలను ఎక్కువగా ఉడికించకండి, లేదంటే మాంసం గట్టిగా అవుతుందికొంచెం కొబ్బరి పాలు కలిపితే రుచి ఇంకా పెరుగుతుందిఫ్రైడ్ ఉల్లిపాయలు (బిరిస్తా) వేసుకుంటే హోటల్ స్టైల్ టేస్ట్ వస్తుందిస్పైసీగా కావాలంటే గ్రీన్ చిల్లీ పేస్ట్ ఉపయోగించండిప్రెషర్ కుకర్‌లో కాకుండా హాండీలో దమ్ చేస్తే మంచి ఫ్లేవర్ వస్తుంది


జాగ్రత్తలు..

పీతలను శుభ్రం చేసే సమయంలో జాగ్రత్తగా ఉండాలి

ఫ్రెష్ పీతలనే ఉపయోగించాలి

ఎక్కువ మసాలా వేయకుండా బ్యాలెన్స్‌గా వాడాలి

# ఏసీ గదుల్లో ఎక్కువగా ఉంటున్నారా- అయితే, ఇది తెలుసుకోవాల్సిందే..!!



వేసవి తీవ్రత పెరుగుతోంది. ఏసీ వినియోగంలోనూ గణనీయంగా మార్పు వచ్చింది. వేసవి వేడిని తట్టుకునేందుకు ఇళ్లలో, కార్యాలయాల్లో, వాహనాల్లో ఎక్కువసేపు ఏసీ వినియోగిస్తున్నారు. ఏసీ లో ఎక్కువ సేపు ఉండటం తో అనేక సమస్యలు పొంచి ఉన్నాయి. చల్లదనం కోసం ఏసీని ఎక్కువ గా వినియోగిస్తే దీర్ఘకాలిక సమస్యలు వస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీంతో.. ఎక్కువగా ఏసీకి అలవాటు పడకుండా.. జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. వినియోగం విషయంలోనూ కీలక సూచనలు అందిస్తున్నారు. వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఏసీ వినియోగం వేగంగా పెరుగుతోంది. అయితే రోజంతా లేదా ఎక్కువసేపు ఏసీ గదుల్లోనే ఉ ండటం ఆరోగ్యపరంగా, ఆర్థిక పరంగా సమస్యలకు దారి తీస్తుందని వైద్యులు, నిపుణులు హెచ్చరిస్తున్నారు. శ్వాస సంబంధిత సమస్యలు, చర్మ పొడి బారడం, తలనొప్పి, అలసట వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉ ంది. గదులు సరైన విధంగా శుభ్రం చేయకపోతే బ్యాక్టీరియా, ఫంగస్ పెరిగి అలర్జీలు, సైనస్ సమస్యలు పెరిగే ప్రమాదం ఉంటుంది. ఏసీ గదుల్లో గాలి పొడిగా ఉండటం వల్ల దుమ్ము, బ్యాక్టీరియా, వైరస్ కణాలు గాలిలో ఎక్కువసేపు తేలియాడే అవకాశం ఉంది. ఇవి శ్వాస ద్వారా శరీరంలోకి చేరి అలర్జీలు, సైనస్, ఆస్తమా, ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్లకు దారితీసే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఏసీ గదుల్లో తేమ శాతం తగ్గిపోవడంతో చర్మంలోని సహజ తేమ క్రమంగా తగ్గుతుంది. దీంతో చర్మం పొడిబారడం, చెమట తగ్గడం, చర్మం పెళుసుగా మారడం, అలర్జీలు రావడం వంటి సమస్యలు తలెత్తవచ్చు. వేసవి వేళ నిపుణుల సూచనలు ఎక్కువసేపు చల్లని వాతావరణంలో ఉండటం వల్ల శరీరం ఆ ఉష్ణోగ్రత కు అలవాటు పడుతుంది. బయట వేడి వాతావరణంలోకి వెళ్లినప్పుడు జలుబు, జ్వరం, తలనొప్పి వంటి సమస్యలు కలగవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. అదే విధంగా ఏసీలో చెమట పట్టకపోవడం వల్ల దాహం తక్కువగా అనిపిస్తుంది. దీనివల్ల నీరసం, అలసట, డీహైడ్రేషన్ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. దీర్ఘకాలం ఏసీ గదిలో కూర్చోవడం వల్ల రక్తప్రసరణ మందగించి కండరాలు, కీళ్ల నొప్పులు రావచ్చని వైద్యులు చెబుతున్నారు. గదిలో సహజ గాలి ప్రవేశించేలా చూడాలి. ఏసీ ఉష్ణోగ్రతను 24–26 డిగ్రీల మధ్య ఉంచాలి. తరచూ బయటకు వెళ్లి స్వచ్ఛమైన గాలి పీల్చాలి. చర్మం కోసం మాయిశ్చరైజర్ ఉపయోగించాలి. సమయానికి తగినంత నీరు తాగాలి. తాత్కాలికంగా చల్లదనాన్ని అందించే ఏసీపై పూర్తిగా ఆధారపడకుండా, మితంగా వినియోగిస్తే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.



# వేసవిలో ఏ సమయంలో రాగి జావ తాగాలి- ఇలా చేస్తే ఫుల్ ఎనర్జీ..!!



వేసవిలో ఎండ తీవ్రత పెరుగుతోంది. శరీరం డీ హైడ్రేట్ కాకుండా కాపాడుకోవటం అవసరం. ఈ కాలంలో శీతల పానీయాల వైపు పరుగులు పెడుతుంటారు. కానీ, అవి ఇచ్చే ఉపశమనం తాత్కాలికమే కాకుండా, ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది. అయితే, వేసవిలో శరీరానికి కావాల్సిన శక్తిని అందించే అద్భుత పానీయం రాగి జావ. ప్రాచుర్యం పొందిన పోషక పదార్థం. ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే ఆహారం. శరీరానికి కావాల్సిన పోషకాలను అందించటం లో సహకరిస్తుంది. ఇందులో ఉండే కార్బోహైడ్రేట్లు శరీరానికి తక్షణ శక్తిని ఇస్తుంది. అయితే, ఈ రాగి జావ ఎంత మంచిదో... అతిగా తీసుకుంటే సమస్యలు ఉన్నాయని తాజా అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఉదయం వేళ ఖాళీ కడుపుతో తీసుకుంటే మరింత శక్తివంతగా పని చేస్తుంది. అదే విధంగా జీర్ణ వ్యవస్థ పని తీరు ను మెరుగు పరుస్తుంది. కడుపులో సహజంగా వచ్చే సమస్యల నియంత్రణలో మేలు చేస్తుంది. ఇందులో ఉండే ఫైబర్ కారణంగా కడుపు నిండుగా ఉండటంతో పాటుగా బరువు తగ్గించటంలోనూ సహాయ కారిగా నిలుస్తుంది. రాగిజావ సహజ సిద్ధంగా శరీరానికి మేలు చేస్తుంది. ఇందులో ఉండే కాల్షియం.. పోషకాలు ఎంత గానో ఉపకరిస్తాయి. చర్మానికి కావాల్సిన తేమను అందించి..ఆరోగ్యంగా ఉంచేందుకు సహకరి స్తుంది. మధుమేహ వ్యాధి గ్రస్తులకు ఈ జావ మేలు చేస్తుంది. ఇందులో గ్లైసెమిక్ ఇండెక్స్ మోతాదు తక్కువగా ఉంటుంది. దీని కారణంగా చెక్కెర స్థాయి నియంత్రణలో ఉ ంచుతూ.. శరీరానికి శక్తిని అందిస్తుంది. ఉదయం వేళలో తీసుకోవటం ద్వారా శరీరానికి తక్షణ శక్తిని ఇస్తూనే.. ఎముకలకు బలాన్నిస్తుంది. ఇందులో ఉండే ప్రొటీన్ కణాల పునరుద్దరణకు సహకరిస్తుంది. ఇక, ఇదే సమయంలో రాగిజావ కు ప్రతీ రోజు ఒక సమయం కేటాయించి.. ఆ టైమ్ లో తీసుకోవటం ద్వారా ఆరోగ్య పరంగా ప్రయోజనం ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు. రాగిజావ వినియోగం పై నిపుణుల సూచనలు రాగిజావ వినియోగంలోనూ కొన్ని సూచనలు చేస్తున్నారు. రాగి జావ ఉదయం వేళ తీసుకుంటే మంచి లాభాలు ఉ ంటాయి. రాత్రి సమయంలో కొందరికి ఇబ్బందులకు కారణం అవుతుందని చెబుతున్నారు. అదే విధంగా మూత్రాయశయ సమస్యలు... కిడ్నీల్లో రాళ్లు ఉన్న వారు రాగిజావ తీసుకోకపోవటం మంచిదని సూచిస్తున్నారు. బరువు పెరగాలనుకొనే వారికి రాగిజావ వలన ప్రయోజనం ఉండదు. అదే విధంగా మోతాదు మేరకు వినియోగిస్తే సమస్యల ఉండవని.. అంతకు మించి తీసుకుంటే కడుపులో ఉబ్బరం తో పాటుగా డయేరియాకు అవకాశం ఉ ంటుందని అలర్ట్ చేస్తున్నారు. థైరాయిడ్ సమస్యలు ఉన్న వారు వైద్యుల సూచనల మేరకే రాగిజావను తీసుకోవటం మంచిది. ప్రస్తుతం ఇన్ స్టంట్ గా వస్తున్న రాగిజావ కంటే ఇంట్లో తయారు చేసుకునే రాగిజావ ఆరోగ్య రీత్యా మంచిది. సహజసిద్ధమైన డ్రింక్ గా భావించే రాగిజావ వలన ఎన్నో ప్రయోజాలు ఉన్నా.. వినియోగంలో మాత్రం కొన్ని జాగ్రత్తలు తప్పవని నిపుణులు సూచిస్తున్నారు.

కందనవోలు



## శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం



కందనవోలు శ్రీశైలం లోకకల్యాణం కోసం దేవస్థానం ఉదయం ఆలయ ప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారంస్వామి) వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికా నక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలుదేవస్థానం సేవ గా(సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతాన భాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు

## ఆంధ్రప్రదేశ్ రాజధాని అంశాన్ని రాజ్యాంగ పరిధిలోకి చేర్చండి

**రాజ్యాంగ సవరణ తో మాత్రమే స్థిరమైన రాజధాని ఏర్పాటు**

**కర్నూలు డిసిసి అధ్యక్షులు×అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ**






కందనవోలు కర్నూలు స్థానిక కళావెంకట్రావు భవనం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుండి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో 28.03.2026న అమరావతిలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించిన రాజధాని తీర్మానం రాజకీయ సంకల్పాన్ని ప్రతిబింబిస్తూ పాలనలో స్పష్టత, పెట్టుబడిదారుల నమ్మకాన్ని పెంచే దిశగా ఒక సానుకూల అడుగు మాత్రమే అని అన్నారు. అయితే ఒక ఉన్నత న్యాయవాదిగా, న్యాయపరంగా ఇది కేవలం సిఫారసు మాత్రమే, చట్ట సవరణ అధికారం పార్లమెంట్‌దే మరియు భవిష్యత్తులో మార్పులకు అవకాశం ఉంటుంది అని అన్నారు. కాబట్టి దీర్ఘకాల స్థిరత్వం కోసం రాజధాని అంశాన్ని రాజ్యాంగంలో చేర్చడం సముచితం, ఎందుకంటే ఆర్టికల్ 368 ప్రకారం రాజ్యాంగ సవరణకు ఉన్న కఠిన ప్రమాణాలు దీన్ని దాదాపు శాశ్వతంగా నిలబెడతాయి అని అన్నారు. ఇదే సమయంలో రాజధాని వ్యవస్థపై అంశం సుప్రీమ్ కోర్టులో పెండింగ్‌లో ఉండటం గమనార్హం. మొత్తంగా, రాష్ట్ర రాజధాని తరచుగా మారే అంశం కాకపోవడంతో, ప్రస్తుత తీర్మానం ఒక ముందడుగు అయినప్పటికీ, నిజమైన స్థిరత్వం రాజ్యాంగ పరిరక్షణ ద్వారానే సాధ్యమవుతుంది అని ఆ విధంగా రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురవాలి అని, కాంగ్రెస్ పార్టీ అమరావతి రాజధానికి సానుకూలంగా ఉంది అని, కానీ రాయలసీమ ప్రాంత ప్రజలకు అన్యాయం జరగకుండా ఇచ్చిన మాట ప్రకారం హై కోర్టు బెంచ్ మరియు ఇతర సదుపాయాలు వెంటనే కల్పించాలని క్రాంతి నాయుడు డిమాండ్ చేశారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి






కందనవోలు కర్నూలురోడ్డు ప్రమాదాలు జరిగిన ప్రదేశంలో మరల ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు..మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్లాక్ స్పాట్స్ గా గుర్తించిన రహదారి ప్రాంతాల్లో ప్రమాదాలు జరుగకుండా బ్యారికేడింగ్, రంబుల్ స్ట్రిప్స్, సైన్ బోర్డ్స్ లాంటివి ఏర్పాట్లను త్వరితగతిన చేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బి, నేషనల్ హైవే కర్నూలు,అనంతపురం, కడప ప్రాజెక్ట్ డైరెక్టర్లను ఆదేశించారు.. పెద్దపాడు నుండి హైదరాబాద్ ఎన్హెచ్ కు లింక్ చేస్తూ ఔటర్ రింగ్ రోడ్ ఏర్పాటు కు సంబంధించిన ప్రతిపాదనలు కుడా నుండి రాగానే త్వరితగతిన పనులు ప్రారంభించాలన్నారు. ఉల్లిందకొండ వద్ద పిస్తా హౌస్ నుండి ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వరకు ఇల్యూమినేషన్ పనులు వెంటనే చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హైవే, ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.. అదే విధంగా నన్నూరు టోల్ గేట్ వద్ద కూడా ఇల్యూమినేషన్ లైటింగ్ పనులు చేయాలన్నారు. హైవే మధ్యలో ఉండే మీడియన్ల ఏమైనా ఓపెన్ చేసి ఉంటే వాటిని మూసి వేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చే పనులలో పురోగతిని తీసుకొని రావడంతో పాటు, గడువులోగా పనులు పూర్తి చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. నేషనల్ హై వే స్ట్రెచ్ లలో మీడియన్స్ నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ నేషనల్ హై వే అధికారులను ఆదేశించారు..జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ నేషనల్ హైవే పిస్తా హౌస్ నుండి చిన్నటేకూరు వరకు, నన్నూరు టోల్ గేట్ వద్ద హై మాస్ ఇల్యూమినేషన్ లైటింగ్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నేషనల్ హైవే అప్రోచ్ రోడ్ ల వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. అదే విధంగా స్పీడ్ బ్రేకర్ లకు పెయింటింగ్ వేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నేషనల్ హై వే స్ట్రెచ్ లలో మీడియన్స్ నిర్వహణ సక్రమంగా నిర్వహించాలన్నారు.సమావేశంలో ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, డి టీ సీ శాంత కుమారి, ఎన్ హెచ్ పిడి లు, తదితరులు పాల్గొన్నారు..

## అమ్మవారికి కొబ్బరికాయల సమర్పణ





కందనవోలు శ్రీశైలం చైత్రమాసంలో పౌర్ణమి తరువాత శ్రీ భ్రమరాంబాదేవి అమ్మవారికి కుంభోత్సవం జరపడం సంప్రదాయం. ఈ సంవత్సరం ఏప్రిల్ 7న ఈ కుంభోత్సవం నిర్వహించబడుతుంది. అమ్మవారికి సాత్త్వికబలి నిర్వహించేందుకు ( కొబ్బరికాయలు,గుమ్మడికాయలు, నిమ్మకాయలు, మొదలగునవి సమర్పించడం) ఈ కుంభోత్సవం జరిపించడం ఆనవాయితీ. కుంభోత్సవం రోజున స్త్రీ వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహారతి సమర్పించడం ప్రధాన ఘట్టం. కాగా ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రోజులలో అమ్మవారికి కొబ్బరికాయలను సమర్పించడం జరుగుతోంది. ఇందులో భాగంగా మంగళవారం అనగా ఈ రోజున (31.03.2026) అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ముందుగా అమ్మవారి ఆలయ ప్రదక్షిణ మండపంలో కొబ్బరికాయలను రాశిగా పోసి పసుపు,కుంకుమలతో వాటికి పూజాదికాలు జరిపించడం జరిగింది. తరువాత అమ్మవారికి ఈ కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి.

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



కందనవోలు కర్నూలు కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని ఎంపీ బస్తిపాటి నాగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు...పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో పాల్గొంటున్న ఎంపీ , ఢిల్లీలోని కేంద్ర మంత్రి నివాసంలో ఆయనను కలిసి శాలువాతో సత్కరించారు..ఈ సందర్భంగా జిల్లాలో గనుల అభివృద్ధి, మౌలిక సదుపాయల కల్పనపై ఎంపీ నాగరాజు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తో చర్చించారు

### బహుజన్ సమాజ్ పార్టీ కర్నూల్ సిటీ తరపున కర్నూలు జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా, :- బండారి చంద్రుడు అడ్వకేట్,



కందనవోలు న్యూస్ కర్నూలుకర్నూలు నగరం కర్నూలు జిల్లా కోర్టు ఆవరణంలో బార్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు జరిగే ఎలక్షన్ లో 2026 బినీ 27 సం" బార్ ఎలక్షన్లో బండారి చంద్రుడు అడ్వకేట్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం జరిగింది స్పోర్ట్స్ సెక్రటరీ గా ఎన్నికయినా మిత్రుడు కాటి పోగు ప్రభాకర్ అడ్వకేట్ కి పోటీ చేసిన జిల్లా బారు అసోసియేషన్ సెక్రటరీలకు ఎన్నికైనందుకు వారికి శుభాకాంక్షలు ధన్యవాదాలు తెలియజేసిన, మౌలాలి అడ్వకేట్ బాఖ నంద్యాల జిల్లా ఇంచార్జ్ బిఎల్ఎఫ్ జిల్లా కన్వీనర్, రాజు కుమార్బహుజన్ సమాజ్ పార్టీ కర్నూల్ సిటీ ఇన్చార్జ్ కి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. గెలుపు ఓటమిను సహజం ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని పరిరక్షించాలి ప్రతి పౌరుని హక్కులను కాపాడడంలో నెమగ్నమై చట్టాలను అమలు చేసే ప్రజలకు ధైర్యాన్ని కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎ.రాజేష్ అడ్వకేట్, మం. రాజ్ కుమార్ బి.ఎస్.పి 45 లేబర్ కాలనీ కృష్ణ బీఎస్పీ నాయకులు, అడ్వకేట్లు బహుజన నాయకులు పాల్గొన్నారు

## జిల్లాలో పరిశ్రమలకు ఊతం

**- రూ.97 లక్షల రాయితీలకు ఆమోదం**

**12 పరిశ్రమల యూనిట్లకు ఆర్థిక ప్రోత్సాహం**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

కందనవోలు నంద్యాలఉత్పాదన, సేవా రంగాల్లో 12 యూనిట్లకు ఆర్థిక ప్రోత్సాహం అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (ఆఎఇఖఅ) సమావేశం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ ఎస్. మహబూబ్ బాషా, డి ఆర్ డి ఏ పి డి శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, ఎల్‌డీఎం రవీంద్ర కుమార్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి నాగరాజు తదితర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సంబంధించి ఇప్పటివరకు మొత్తం 868 దరఖాస్తులు అందగా, సింగిల్ డెస్క్ విధానం ద్వారా 846 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు.








పెండింగ్‌లో ఉన్న 22 దరఖాస్తులను సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహంలో భాగంగా ప్రభుత్వ పథకాల ద్వారా పెట్టుబడి రాయితీలు, పావలా వడ్డీ, విద్యుత్ చార్జీలపై సబ్సిడీలు, సేల్స్ ట్యాక్స్ రాయితీలు వంటి ప్రయోజనాల కింద ఉత్పాదన మరియు సేవా రంగాలకు చెందిన 12 పరిశ్రమల యూనిట్లకు మొత్తం రూ.97.08 లక్షల రాయితీలను కమిటీ ఆమోదించినట్లు తెలిపారు.జిల్లాలో నూతనంగా ఆమోదం పొందిన 19 ప్రాజెక్టుల పురోగతిపై సమగ్ర అవగాహన కలిగి, భూసంబంధిత సమస్యలు, నీటి వనరులకు సంబంధించిన అడ్డంకులు వంటి అంశాలను విశ్లేషించి, తగిన పరిష్కార చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఔఇఆఅంఖ తో సమన్వయం చేసుకుంటూ ప్రతి ప్రాజెక్టులో ఎదురవుతున్న సమస్యలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎల్‌పీజీ గ్యాస్ సరఫరాకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే జాయింట్ కలెక్టర్‌కు సమాచారం చేరే విధంగా చర్యలు తీసుకోవాలని పరిశ్రమల మేనేజర్‌కు సూచించారు. జిల్లాలోని 44 విభాగాల్లో 12 విభాగాల పనితీరు నిరుత్సాహకరంగా ఉన్న నేపథ్యంలో, వాటి పనితీరును మెరుగుపర్చేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన కింద ఈ ఆర్థిక సంవత్సరానికి 260 మందికి శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటివరకు కేవలం 90 మందికి మాత్రమే శిక్షణ పూర్తయినట్లు వెల్లడైందని, లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.పీఎం విశ్వకర్మ పథకం అమలుపై కూడా సమీక్ష నిర్వహించారు. శిక్షణ కేంద్రాల పనితీరు, లబ్ధిదారులకు అందాల్సిన టూల్ కిట్లు, రుణాల మంజూరు తదితర అంశాలపై వివరాలు ఇవ్వాలన్నారు. ఇప్పటివరకు 3,662 మందికి శిక్షణ పూర్తవగా, సుమారు 7,000 మందికి పైగా అభ్యర్థులు ఆమోదం పొందినట్లు వెల్లడించారు. ప్రస్తుతం కోబ్లర్ (చెప్పులు కుట్టే వారు), గోల్డ్‌స్మిత్ (బంగారు పనివారు) విభాగాలకు మాత్రమే రిజిస్ట్రేషన్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గతంలో పనిచేసిన 9 ప్రైవేట్ శిక్షణ కేంద్రాలకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి సమగ్ర నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా బ్యాంకుల ద్వారా మంజూరైన రుణాలు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై సమగ్ర నివేదికను 3 రోజుల్లో సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లాలో మొత్తం ఎంఎస్ఎంఈల సంఖ్య, మండల వారీగా ఎంఎస్ఎంఈలు, ఉద్యమ్ రిజిస్ట్రేషన్ల వివరాలు, ఆన్‌లైన్ రిపోర్టులు మరియు పెండింగ్ స్థితిగతులపై పూర్తి సమాచారం వెంటనే సమర్పించాలని కలెక్టర్ సూచించారు.

## విపత్తు నివారణకు పకడ్బందీ చర్యలు తప్పనిసరిజిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

కందనవోలు నంద్యాలవిపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ముందస్తు సన్నద్ధతతో పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో 2026 సంవత్సరపు మొదటి విడత విపత్తు నిర్వహణపై నిర్వహించిన సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ తోగట ప్రియాంకతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఏర్పడే కరువు పరిస్థితులు కూడా విపత్తులలో భాగమేనని పేర్కొన్నారు. విపత్తు సంభవించిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే, ముందస్తు ప్రణాళిక మరియు సన్నద్ధత అత్యంత కీలకమని స్పష్టం చేశారు. వర్షాభావ పరిస్థితుల్లో పంటలను ఎలా రక్షించుకోవాలో రైతులకు తగిన మార్గదర్శకాలు ఇవ్వాలని, భూగర్భ జలాల లభ్యత తగ్గే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని హార్టికల్చర్ మల్చింగ్ వంటి పద్ధతులను ప్రోత్సహించాలని సూచించారు. పంట నష్టం సంభవించిన వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు భరోసా కల్పించాలన్నారు. తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, పశువుల కోసం ఏర్పాటు చేసిన నీటి తొట్టెల వద్ద ఎలాంటి లీకేజీలు లేకుండా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. వేసవికాలంలో అగ్నిప్రమాదాల ప్రమాదం ఎక్కువగా ఉండే నేపథ్యంలో అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.రాబోయే మూడు నెలల్లో ఉపాధి హామీ పథకం ద్వారా ఫీడర్ ఛానల్స్ శుభ్రపరిచే పనులు, పూడికతీత వంటి పనులను పూర్తి చేయాలని పేర్కొన్నారు. చెరువుల కట్టల్లో ఏర్పడిన గండ్లు, ఇతర నష్టాలను తక్షణమే మరమ్మతు చేయాలని, రోడ్లు మరియు భవనాల శాఖ, పంచాయతీ రాజ్ శాఖలు అవసరమైన పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అలాగే ఆపద మిత్ర వాలంటీర్లకు శిక్షణ అందించి, విపత్తుల సమయంలో వారి సేవలను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. విపత్తుల సమయంలో ప్రజలకు అండగా నిలవడం అధికారుల ముఖ్య బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా ఏప్రిల్, మే, జూన్ నెలల్లోనే చెరువుల కట్టలను బలోపేతం చేయడం, పిచ్చి మొక్కలను తొలగించడం వంటి ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే గతంలో కొన్ని విపత్తుల సందర్భాల్లో అధికారుల స్పందన తగిన స్థాయిలో లేకపోవడం గమనించామని, అవగాహన లోపం మరియు సమన్వయాభావం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని విమర్శించారు. జల్లనూరు టాంక్ ఘటనను ఉదాహరణగా ప్రస్తావిస్తూ, సమాచారం అందినా సమయానికి స్పందించలేదని పేర్కొన్నారు.

